నట్టుకమైన
పాతదంపుడుబియ్యం
పాతమరబియ్యంనకు
ఫోన్ నెం. 704
శ్రీవిజయరైస్ కంపెనీ గవర్నరుపేట విజయవాడ-2

Regd. No. M. 1118

సంపుటం 49 సంచిక 271

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

మహానగరం ప్రసిద్ధిగాంచినది
లలిత బత్తీలు
N.K. SUBBIAH SETTY & SONS
"KOKILA BUILDING" BANGALORE-2.

గురువారం 3-1-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

పంచాయతీరాజ్య వ్యవస్థపట్ల ప్రజలలో ఏర్పడిన నిరుత్సాహం

కారణా లేమిటో పరిశీలించాలని ముఖ్యమంత్రి సంజీవరెడ్డి ప్రకటన

రాష్ట్ర పంచాయతీ మండలికి ప్రారంభోత్సవం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 2:

మహాదుసంవత్సరాలక్రితం పంచాయతీరాజ్యవ్యవస్థ ప్రారంభించినప్పుడు ఉన్న ఉత్సాహము నేడు మృగ్యమైందని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు అన్నారు.

ఈ సందర్భమున ప్రజలలో వుత్సాహము తగ్గుముఖములో వుందనీ, గ్రామీణ అభివృద్ధికి అత్యంత అవసరమైన ప్రజావుత్సాహము తగ్గడానికి గల కారణాలను తెలుసుకొనుటకు త్వరితముగా పరిశీలించాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడుతున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఇవాళ సచివాలయం సమావేశమందిరములో పంచాయతీల రాష్ట్రమండలికి ప్రారంభోత్సవం చేశారు.

ముఖ్యమంత్రి ఇలా అన్నారు: "ప్రజాస్వామ్య వికేంద్రీకరణ కార్యక్రమం ప్రారంభమై మూడుసంవత్సరాలు అయింది. పంచాయతీసమితులు, జిల్లాపరిషత్తుల నిర్వహణ మొత్తము మీద తృప్తికరముగా వుంటున్నదని చెప్పవచ్చును. వివిధస్థాయిలో పరిపాలా బాధ్యతను ప్రజాస్వామ్యవ్యవస్థలకు అప్పగించాలనేది ప్రభుత్వ సంకల్పము. ఆ పంగతి మీ కందరికీ తెలిసిందే. అప్పుడు రాష్ట్రస్థాయిలో విధానాలను మాత్రము నిర్ణయించడము ప్రభుత్వము వారి కర్తవ్యము అవుతుంది. అదేవి ధముగా భారీపథకాలు మినహా, మిగతాపథకాలు క్రమంగా పంచాయతీసమితులకు, పరిషత్‌లకు అప్పగించబడతాయి. మూడుసంవత్సరాలక్రితము ఈసంకల్పముతోనే ప్రభుత్వము ప్రజాస్వామ్య వికేంద్రీకరణకు పూనుకున్నది. పంచాయతీరాజ్యము ప్రారంభించినప్పుడు ప్రజలు అమితవుత్సాహము కనబర్చారు. కాని దురదృష్టవశాత్తు ఆ వుత్సాహము నేడు కనిపించడములేదు. ప్రజాస్వామ్య వ్యవస్థలలో సన్నిహిత సంబంధముకలిగిన పంచాయతీరాష్ట్రమండలిసభ్యులైనమీరు ప్రజలలో వుత్సాహము, ఆ సక్తితగ్గుటకు కారణాలను గుమించి వుత్సాహాన్ని పునరుద్ధరించుటకు చర్యలు తీసుకోవాలి. ప్రజలు ముందుకు రాకపోతే గ్రామాభ్యుదయం అసాధ్యమౌతుందిగను ఇది చాలా అవసరము."

ఎల్లకాలము ప్రభుత్వసహాయంకోసము ఎదురు చూస్తూ వుండటము మంచిదిగాదని ముఖ్యమంత్రి ప్రజాస్వామ్య సంస్థలను హెచ్చరించారు.

"సాధనసంపత్తిని సమీకరించుకోవాలి. నగదులో ఇవ్వలేనిపాలములుంటే అక్కడప్రజలు కనీసము శ్రమదానముచేయాలి. సేవయే లక్ష్యముగాగల గ్రామనాయకత్వము ఏర్పడాలి. ప్రజాస్వామ్య వికేంద్రీకరణ శాశ్వతము, నిరంతరము కొనసాగేది. అందువలన ఇది తాత్కాలికమనే భ్రమ ఎవరికీ వుండనవసరములేదు. పంచాయతీసమితులకు లేదా మరే ప్రజాస్వామ్యవ్యవస్థగాని చేసే సూచనలను ప్రభుత్వము సంతోషముగా, శీఘ్రంగా పరిశీలిస్తుంది. అయితే వెర్రిమొర్రికోర్కెలుగా, ఆచరణసాధ్యముగాని కోర్కెలుగా మాత్రము వుండకూడదు. పంచాయతీలమండలి ఏర్పడినందున గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలకు, ఇతర కార్యక్రమాలకు ప్రోత్సాహము లభించగలదని ఆశిస్తున్నాను" అని ముఖ్యమంత్రి చెప్పారు.

ప్రారంభములో పండలికి ప్రారంభోత్సవం చేయవలసిందిగా ముఖ్యమంత్రిని కోరుతూ ప్రణాళికలు, పంచాయతీ రాజ్యమంత్రి డాక్టర్ మర్రిచెన్నారెడ్డి మండలి ఉద్దేశ్యాలను లక్ష్యాలను వివరము చేశారు. ఉత్తరోత్తరా పంచాయతీ శిక్షణ పాఠశాలలుకూడా మండలి అధీనములో వుండగలవని అన్నారు. సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అధ్యక్షులుగావున్న అఖిల భారత పంచాయతీ పరిషత్‌లో సహకరించి మండలి పనిచేయగలదని తెలియజేశారు. మాతవముగా ఏర్పడిన ఈ మండలి తనకృషిద్వారా పునికిని సార్థకము చేసుకోగలదని ఆశిస్తున్నామన్నారు.

శాసన సభ్యులు శ్రీ జలగం వెంగళరావును పంచాయతీల నూతన మండలికి అధ్యక్షులుగా ప్రభుత్వం నియమించివున్నట్లు మంత్రి ప్రకటించారు.

రాష్ట్రమండలిలో ఈ క్రింది వారు వుంటారు:—జిల్లా పంచాయతీ సంఘాల సభ్యులందరు. జిల్లాపరిషత్‌ల అధ్యక్షులు, శ్రీయుతులు ప్రభాకర్‌జీ, హెచ్. రామలింగారెడ్డి, కుండి జగన్నాథం, కోదండరామరెడ్డి, భీమ్‌రావు, కె. పున్నయ్య, వి. రామారావు, శ్రీమతి రామసుబ్బమ్మ, శ్రీమతి యం. కమలశ్రీమతి యం. సూర్యావతి, శ్రీమతి కమలాదేవి చౌదరి; శ్రీ భట్టం శ్రీరామమూర్తి, శ్రీ రామచారి, శ్రీ రఘోత్తమరెడ్డి, శ్రీ మహమ్మద్ ఇస్మయిల్, శ్రీ వరశురాంవాయుడు శ్రీ నికల్‌రెడ్డి.

ఈ క్రిందివారు రాష్ట్రమండలి కార్యవర్గముగా వుంటారు:

అధ్యక్షుడు (ప్రభుత్వము నియమించినవారు), ప్రధాన కార్యదర్శి, కార్యదర్శులు ఇద్దరు (కార్యవర్గం ఎన్నుకునేవారు)

జిల్లాకు ఒకరు చొప్పున జిల్లాసంఘాలు ఎన్నుకునే 20 మంది, జిల్లాపరిషత్ అధ్యక్షులు, శ్రీ జె. వెంగళరావు, శ్రీ అల్లూరి బాపిరెడు, శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి, శ్రీ కుండి జగన్నాథము, శ్రీమతి యం. సూర్యావతి; శ్రీమతి కమలాదేవి చౌదరి, శ్రీ జె. రఘోత్తమరెడ్డి, శ్రీ మహమ్మద్ ఇస్మయిల్ శ్రీ భట్టం శ్రీ రామమూర్తి, శ్రీ కె. పున్నయ్యలు సభ్యులుగా వుంటారు.

జనరల్‌బాడీ, ప్రస్తుత కార్యవర్గములు పదవీకాలము 1963 జనవరి 1 నుండి 3 సంవత్సరాలవరకు వుంటుంది.



పాశ్చాత్య కూటమికి మరింత పటిష్ఠమైన నాయకత్వం

కెనెడీ ఆలోచన: నాటోకు అణ్వస్త్రబలంపై డీగోల్‌తో చర్చలు

రష్యాపట్ల ఇక "క్యూబా పద్ధతినే" అనుసరించడానికి నిర్ణయం

పాంబీచ్, జనవరి 2:

పాశ్చాత్య కూటమికి ఈ ఏడాది మరింత పటిష్ఠమయిన నాయకత్వం సమకూర్చాలని అధ్యక్షుడు కెనెడీ యోచిస్తున్నట్లు అధికారవర్గాలు తెలియజేశాయని పత్రికలు వ్రాశాయి. అమెరికా మిత్రులకు అయిష్టంగా వున్నాసరే, ఈవిషయంలో ముందుకు పోవాలనే కెనెడీ భావిస్తున్నారట.

అంతర్జాతీయ కమ్యూనిజం 'బిగ్' నన్న గిరిందని, క్యూబా గురించి అమెరికా ధైర్యంగా వ్యవహరించడం ఇందుకు ఒక కారణమని, కనుక ఇతర ప్రచ్ఛన్నయుద్ధ సమస్యలపై కూడా నాయకత్వం బలమై నదిగా వుండాలని కెనెడీ ఆలోచన.

ఐరోపాకు నాటో ఆధీనంలో ఒక అణ్వస్త్రబలం సమకూర్చే విషయమై డీగోల్‌తో త్వరలోనే చర్చ సాగించాలని కెనెడీ వుద్దేశిస్తున్నారు.

ప్రాక్పశ్చిమ విధాన ఘర్షణలలో శ్రీ క్రుశ్చేవ్ ఇంకా జాగ్రత్తగా వ్యవహరించగలరని కెనెడీ ఆశ. అయితే పరిష్కారంకోసం ముందుకు సాగదు. రష్యా జీవన ప్రమాణాలు పెరుగుతుంటే, సోవియట్ కఠినవైఖరి సడలగలదని, పశ్చిమ ఐరోపాలో ముఖ్యమయిన సంబంధాలు వృద్ధి చెందగలవని కెనెడీ నమ్మకంగా ఈ వర్గాలవారు తెలియజేశారు.

నాటో అణ్వస్త్రబల ప్రతిపాదనకు డీగోల్ అంగీకరిస్తారని కెనెడీ అంతఉత్సాహంగా ఆశలో ఏమీలేరు. బ్రిటన్ ప్రాన్సు అమెరికాలకే ఈ బలం పరిమితమయితే మిగతా నాటో రాజ్యాలకు భయాలుండవచ్చునని కెనెడీ భావం. భారీ ఎత్తున అణ్వస్త్రబల నిర్మాణానికి తగిన సాంకేతికశక్తి ఫ్రాన్సుకు వున్నదనిగాని, ఆర్థికస్థోమత కలదనిగాని కెనెడీ భావించడంలేదు.

క్యూబానుంచి రష్యా రాకెట్లను, బాంబర్లను, తొలగించివేయాలని అమెరికా గట్టిగా పట్టుబట్టినందువలనే శాంతి అవకాశాలు పెరిగినవని కెనెడీ విశ్వాసం. రష్యా వెనక్కి తగ్గడంలో కూబా ప్రధాని పరువు, ప్రతిష్ఠ కుదుస్తున్నదో, కదిలే లేదా రావల్పిండిలోని మా రాయబారిమీద కూడా భారతదేశాన్ని గురించి ఇంతగానే ప్రశ్నలు వస్తూవుండడాన్ని బట్టి, ఇద్దరు మిత్రులమధ్య తాము సరిగానే వ్యవహరిస్తున్నామన్న సంతోషం కలుగుతున్నదని నవ్వుతూచెప్పారు.

కమ్యూనిస్టు చైనా భారతదేశంమీద దండెత్తడానికి గల కారణాలను వివరించగలరా అని ఒక విలేకరి ప్రశ్నించగా, ఇది ఎప్పటివారు అంచనావేసుకొన వలసిందేనన్నారు. భారతదేశం ఆసియాఖండంలో అగ్రగామిగా వుండడం చైనాకు ఇష్టంలేదని, దానిని దెబ్బతీసి, అవమానపరచి, అప్రతిష్టపాలు చేయాలన్న భావంతో దండయాత్ర చేసి వుండవచ్చునన్నారు. అయితే దీనికి సమాధానంగా భారతజాతిలో కానవచ్చిన సమైక్యత, దృఢసంకల్పంవల్లనూ, భారత మిత్ర రాజ్యాల నుంచివచ్చిన సహాయ సహకారాలవల్లనూ తన అంచనాలు తప్పు అయినట్టుగా కమ్యూనిస్టు చైనా చివరకు గుర్తించినట్టుగాకూడా చెప్పుకోవచ్చునన్నారు.

స్నేహవాతావరణంలో సిరిమావో-చౌ చర్చలు

హాంగ్‌కాంగ్, జనవరి 1:

శ్రీలంక ప్రధాని సిరిమావో బండారనాయకే, చైనా ప్రధాని చౌఎన్‌లై నేడు 'స్నేహపూరిత వాతావరణంలో' కలుసుకొన్నట్లు పెకింగ్ రేడియో ప్రకటించింది.

శ్రీమతి బండారనాయకే కొలంబోలో జరిగిన ఆరు నిష్పాక్షికరాజ్యాల సమావేశం పనుపున పెకింగ్ చేరింతర్వాత వీరిరువురూ కలుసుకొనటం ఇది రెండవసారి. తొలిసమావేశం నిన్న సాయంత్రం జరిగింది. దాని తర్వాతనే శ్రీమతి బండారనాయకె సంవత్సరాది సందర్భంలో శ్రీ చౌ చేసిన విందులో పాల్గొన్నారు.

నేటి సమావేశానికి పెకింగ్‌లోని శ్రీలంక రాయబారి, చైనా విదేశాంగమంత్రి చెన్‌యీ, కొంబోలోని చైనా రాయబారికూడా హాజరైనారు.

ఈరాత్రి చైనా అధ్యక్షుడు లియుషావోచి, ఆయన సతి శ్రీమతి బండారనాయకే గౌరవార్థం విందుచేశారు. ఆసందర్భంలో శ్రీమతి బండారనాయకే, శ్రీ లియూ ప్రసంగిస్తూ, చైనా శ్రీలంక ప్రజలమధ్య స్నేహం శాశ్వతంగా వుండగలదనీ, ఆసియా ఆఫ్రికా దేశాల మధ్య స్నేహసత్సంబంధాలు బలపడి, దినదిన ప్రవర్ధమానం కాగలవనీ ఆశాభావాలు వెల్లడించారు.

ఈవిందుకు ముందు ప్రధాని చౌఎన్‌లై, శ్రీమతి బండారనాయకేలు సంభాషించుకొన్నప్పుడు శ్రీ లియూ, ఉపాధ్యక్షుడు తుంగ్‌పీవూ అక్కడ వున్నట్లు పెకింగ్ రేడియో ప్రకటించింది.

ఇండోనేషియా విదేశాంగమంత్రి సుబాంద్రియో, శ్రీమతి బండారనాయకే కోరికపై తాము పెకింగ్‌కు వెడుతున్నట్లు నేడిక్కడ తెల్పారు.

కొలంబో సమావేశపు ప్రతిపాదనలనే చైనా నాయకులతో చర్చిస్తారనీ, తాము వేరే కొత్త ప్రతిపాదనలేమీ తీసుకుపోవటంలేదనీ, పెకింగ్‌లో చర్చలు ఫలించి చైనా భారతదేశాలను సంప్రతింపులకు కూర్చోపెట్టగలమనే తమ ఆశ అనీ ఆయన అన్నారు.

పెకింగులో తాము కొద్దిరోజులే వుంటారనీ, న్యూఢిల్లీవెళ్ళే ఏర్పాటు లేదనీ కూడా డా॥ సుబాంద్రియో చెప్పారు.

చౌ ప్రసంగం

పెకింగ్, జనవరి 1: చైనా భారత సరిహద్దు వివాదం సమరసంగా పరిష్కారం కాక సమరానికై దారితీయటానికి నెపాన్ని పూర్తిగా భారతదేశం నెత్తిమీదికి నెట్టేందుకు చైనా ప్రధాని చౌఎన్‌లై నిన్న ప్రయత్నించారు.

శ్రీలంక ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే గౌరవార్థం తాము చేసినవిందు సందర్భంలో ప్రసంగిస్తూ శ్రీ చౌ ఇట్లా అన్నారు: చైనా ప్రభుత్వమూ, ప్రజలూఇరుగు పొరుగుదేశాలతో స్నేహంగా వుండాలనీ, సరిహద్దు వివాదాలను సమరసంగా పరిష్కరించుకోవాలనే మొదటినుంచీ ప్రయత్నిస్తున్నారు. ఇక్కడవున్న మా మిత్రులందరికీ కూడా మేము నేపాల్, బర్మాలతో సరిహద్దు తగాదాలను సంతృప్తికరంగా పరిష్కరించుకొన్న సంగతి తెలిసిందే. కొద్దిరోజుల క్రితమే మంగోలియాతో కూడా సరిహద్దు ఒడంబడిక చేసుకొన్నాము. పాకిస్తాన్ చైనాల మధ్యవున్న సరిహద్దు ఎక్కడ ఏ విధంగా వుండాలన్న విషయంలో ఆ దేశంతో కూడా సూత్రప్రాయంగా ఈ మధ్యనేకద ఒప్పందం చేసుకొన్నాము. ఆ రీత్యా రెండుదేశాల మధ్య సరిహద్దు ఒడంబడిక చేసుకోవటానికి వున్నది పడింది. వీటన్నిటినీ బట్టి ఒక ప్రశ్న ఉదయించకమానదు. అదేమిటంటే చరిత్ర రీత్యా మిగిలిపోయిన క్లిష్ట సమస్యలను సోదరసోషలిస్టుదేశాలతోనూ, తదితర దేశాలతోనూ కూడా చైనా సమరసంగా పరిష్కరించుకోగలిగినప్పుడు చైనా భారతదేశాల సరిహద్దు వివాదం ఈ విధంగా పరిష్కారం కాకుండా, సాయుధ సంఘర్షణకు ఎందుకు దారితీసిందీ అని? విషయాలు తెలుసుకొని, మంచిచెడ్డలు నిర్ణయించగలవారందరికీ ఈ ప్రశ్నకు సరియైన, విస్తృతమైన సమాధానం దొరకటం కష్టంకాదని మా నమ్మకం.

తర్వాత శ్రీ చౌ తమంతట తాము అమలు జరిపిన యుద్ధవిరమణవల్ల ఇప్పుడు సరిహద్దున పరిస్థితి శాంతించిందనీ, అయితే భారతదేశం ఇదుకు అనుగుణంగా తగుచర్యలు తీసుకోనందున ఈ యుద్ధవిరమణ ఇంకా అస్థిమితంగా వున్నదనీ అన్నారు. సామ్రాజ్యవాదులు ఈ పరిస్థితిని అవకాశంగా తీసుకొని చైనా భారతదేశాల సంబంధాలను విషపూరితం చేస్తున్నారనీ, యుద్ధోన్మాదం రెచ్చగొడుతున్నారనీ, ఆసియా ఆఫ్రికా సమైక్యతను భగ్నంచేయ చూస్తున్నారనీ అన్నారు.

చైనా—భారత సరిహద్దు తగాదాలోనూ, ఆసియా ఆఫ్రికాదేశాల వ్యవహారాలలోనూ సామ్రాజ్యవాదుల జోక్యాన్ని వ్యతిరేకించటంలో ఆరురాజ్యాల సమావేశం ఏకాభిప్రాయం కలిగివుండటం మాకు చాలా సంతోషం కలిగించింది. యుద్ధవిరమణను స్థిరంచేసి, రెండుపక్షాల మధ్య సంప్రతింపులను ప్రోత్సహించాలని ఆ సమావేశం ఏకగ్రీవంగా తలపెట్టటంకూడా మాకు ఆనందం కలిగించింది. ఇది చైనా భారతదేశాల ప్రజల అభిమతాన్నే గాక, ఆసియా ఆఫ్రికాదేశాల ప్రజలందరి అభిమతాన్ని ప్రతిఫలిస్తున్నది. ఆసియా ఆఫ్రికా మిత్రదేశాలు చైనా భారతదేశాల మధ్య సయోధ్యకై చేస్తున్న యత్నాలను మేము త్రికరణశుద్ధిగా బలపరుస్తున్నామనీ అవి ఫలప్రదం కావాలని మనస్ఫూర్తిగా వాంఛిస్తున్నాము. అని శ్రీ చౌ అన్నారు.

అవతరం అయిన శ్రీలంకతో చైనా సంబంధ బాంధవ్యాల గురించి ఉత్కర్షగా ప్రసంగించారు.

శ్రీ చౌ మాట్లాడటానికిముందు శ్రీమతి సిరిమావో చేసిన ప్రసంగంలోని చాలా భాగాలను నిన్ననే ఈ పత్రిక ప్రచురించింది.

పౌరదుస్తుల్లో కటాంగా సేనల దుశ్చర్య: భారతీయులపైదాడి

అయిదుగురు విద్రోహుల వధ:

ఎలిజబెత్‌విల్లీలో శాఖల పునర్వ్యవస్థీకరణ

లియోపాల్డ్‌విల్లీ, జనవరి 2:

పౌరదుస్తుల్లో ఉన్న కటాంగా సైనికులు ఎలిజబెత్‌విల్లీకి తూర్పుగా భారత సైనికులు అధీనంలో ఉన్న కసాపా అనే స్థావరంమీద దాడి చేసినట్లు తెలుస్తున్నది.

భారతసైనికులు, ఆ దాడిచేసినవారిలో ఒకరిని హతమార్చగా మిగతావారు పారిపోయారు. ఇదేవిధంగా బాన్‌కాస్కాదికా సాగిపోతున్న ట్యునీషియన్ గస్తీదళంమీద కటాంగా సైనికులు కాల్పులు జరిపారు. సమితిసైన్యం ఎదురు కాల్పులు జరుపగా నలుగురు కటాంగా సైనికులు నిహతులైనారు. మిగతావారు టాంకు విధ్వంసక శతఘ్ని ఒకదానిని అక్కడే విడిచిపెట్టి పిక్కబలం చూపారు.

తరువాత భారతసైనికులు, మార్టినీ అనే మ్యూబ్రెన రోడ్డుకూడలి ప్రదేశాన్ని పట్టుకొని సావిర్లీ అనే గ్రామానికి వెళ్లారు.

ఈ సైనికచర్యలో భారతీయులు, 28 మందుపాతరలను వెలికితీశారు. ఇంకా అనేక తుపాకులను బోలెడంత మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

సమితి అజమాయిషీలో యిప్పుడు ఎలిజబెత్ విల్లీ చుట్టూ 20 మైళ్ల విస్తీర్ణంగల ప్రదేశంఉంది. ఎలిజబెత్‌విల్లీ చుట్టూ కటాంగావారు రోడ్లమీద వేసిన అవరోధాలన్నీ ధ్వంసంచేయ బడ్డాయి.

ఎలిజబెత్ సిరీలోని పోలీసు అధికారులను సమితి అజమాయిషీలో తిరిగి తమ అధికారాలను నిర్వర్తించవలసినదిగా లియోపాల్డ్‌విల్లీలోని సమితి ప్రధాన కార్యాలయం ప్రకటించింది. ఎలిజబెత్ విల్లీలోని పోలీసు ఉన్నతాధికారి, ఉద్యోగ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించటానికి పూనుకున్నారు.

భారత్-పాకిస్తాన్ లస్నేహం: అమెరికా ప్రజలపైఖరి

రాయబారి శ్రీ గాల్‌బ్రెత్ వివరణ

మద్రాసు, జనవరి 2:

కమ్యూనిస్టు చైనా దురాక్రమణ ప్రమాదం ఆసియా ఖండానికి ఉపద్రవకరమైనదని అమెరికా భావిస్తున్నదని, ఇది తీవ్రమైన సమస్యగా పరిగణిస్తున్నదని అమెరికా రాయబారి శ్రీ గాల్‌బ్రెత్ నేడిచ్చట పత్రికా విలేఖరుల సమావేశంలో చెప్పారు. అందువల్లనే భారతదేశానికి తక్షణం అవసరమైన సహాయానికి తాము అందజేశామన్నారు.

అయితే ఈ సహాయానికి ప్రతిగా కాశ్మీర్ వ్యవహారంపై పాకిస్తాన్‌తో సమాధానానికి రావాలనే వత్తిడికూడా జరుగుతున్నదనేవార్తను గురించి మీరేమి చెబుతారు అన్న ప్రశ్నకు శ్రీ గాల్‌బ్రెత్ ఇలా అన్నారు:

"ఈ వార్తలు నిజంకాదు. మా వత్తిడి అనేదేమీలేదు. అయితే ఇందులో మా అభిప్రాయం అనేది ఒకటివుంది. ఎందుచేతనంటే అమెరికా చేసే సహాయానికి సంబంధించిన సొమ్ము అమెరికాపౌరులు సమ్మతించినదే. తాము చెల్లించే సొమ్ము సద్వినియోగం కావాలనేకోరిక వారికి సహజంగా వుంటుంది. ఇప్పుడు మేము అటు పాకిస్తాన్‌కు, ఇటు భారతదేశానికి సహాయం చేస్తున్నాము. ఉభయులకు చేసే సహాయం సద్వినియోగం కావాలని కోరుతున్నాము. ఉభయులమధ్య సయోధ్య లేనప్పుడు ఇది సంభవంకాదు. కనుక ఉభయులు ఒక సమాధానానికి రావడం మంచిదనే అభిప్రాయం మాకు వుంది. కమ్యూనిస్టు చైనాను ప్రతిఘటించడానికి పాకిస్తాన్‌తో స్నేహం అవసరమనే గుర్తింపు మీలోకూడా వుందికదా?"

స్వతంత్ర దేశాల అభివృద్ధి అనేది మా ఆశయంగా వున్నప్పుడు, అందుకు ఆయాదేశాలను మేము సహాయం చేసి ప్రోత్సహించినప్పుడు "వత్తిడి" అనే పద్ధతి అనుసరించినందువల్ల తమ లక్ష్యం నెరవేరదనేది కూడా తమకు తెలుసునని కూడా అమెరికా రాయబారి అన్నారు.

కాన్‌మెరా హోటలులో నేటి ఉదయం దాదాపు గంటసేపు విలేకరుల సమావేశం జరిగింది. కమ్యూనిస్టు రాజ్యాలమధ్య విభిన్నాభిప్రాయాలు మొదలుకొని ఆగ్నేయ ఆసియా ఆర్థికాభివృద్ధి వరకు విలేకరులు అడిగిన పెక్కు ప్రశ్నలకు శ్రీ గాల్‌బ్రెత్ సూటిగాను, సంక్షిప్తంగాను సమాధానాలు చెప్పారు.

భారతదేశంలో స్వయంగా ఆయుధ నిర్మాణానికి అనుగుణ దీర్ఘకాల ప్రణాళికనైతే అమెరికా సహాయం జరగగలదా అన్న ప్రశ్నకు "అలాంటిదానికి ఇంతవరకు ప్రణాళిక నేడు సూ బడ్జెట్టులో కేటాయింపుకూడా లేదు" అని సమాధానమిచ్చారు, అమెరికా ప్రస్తుతం ఇచ్చే సహాయం తక్షణావసరం ఏమంటే భారత సైనికదళాల దక్షతను పెంచడం, తమధ్యను సంభవించిన నష్టాలు నగ్రెరాను భర్తీచేయడానికి సంబంధించినదిగా వున్నదన్నారు.

పాకిస్తాన్‌కు సంబంధించిన విలేకరులు అనేక ప్రశ్నలు అడగగా శ్రీగాల్‌బ్రెత్‌వచ్చుతూ, అక్కడ ఎంతగా పాకిస్తాన్‌ను గురించి ప్రశ్నలువర్షం కురుస్తున్నదో, కరాచీ లేదా రావల్పిండిలోని మా రాయబారిమీద కూడా భారతదేశాన్ని గురించి ఇంతగానే ప్రశ్నలు వస్తూవుండడాన్ని బట్టి, ఇద్దరు మిత్రులమధ్య తాము సరిగానే వ్యవహరిస్తున్నామన్న సంతోషం కలుగుతున్నదని నవ్వుతూచెప్పారు.

కమ్యూనిస్టు చైనా భారతదేశంమీద దండెత్తడానికి గల కారణాలను వివరించగలరా అని ఒక విలేకరి ప్రశ్నించగా, ఇది ఎప్పటివారు అంచనావేసుకొన వలసిందేనన్నారు. భారతదేశం ఆసియాఖండంలో అగ్రగామిగా వుండడం చైనాకు ఇష్టంలేదని, దానిని దెబ్బతీసి, అవమానపరచి, అప్రతిష్టపాలు చేయాలన్న భావంతో దండయాత్ర చేసి వుండవచ్చునన్నారు. అయితే దీనికి సమాధానంగా భారతజాతిలో కానవచ్చిన సమైక్యత, దృఢసంకల్పంవల్లనూ, భారత మిత్ర రాజ్యాల నుంచివచ్చిన సహాయ సహకారాలవల్లనూ తన అంచనాలు తప్పు అయినట్టుగా కమ్యూనిస్టు చైనా చివరకు గుర్తించినట్టుగాకూడా చెప్పుకోవచ్చునన్నారు.

విజయసాధనకు వజ్రసంకల్పముతో విరామం లేకుండా పని చేయండి

పొగత్రాగేహరి సందేహము!
దూమపాన ఆచారం
అన్ని సమయాలందునూ మీరు నిరాటంకంగా దూమపానం చేయుటకు వీలుండదు. ఉదాహరణకు, రోగి గదిలో రోగవిముక్తుడై కోలుకుంటున్న రోగి దూమపానం చేయుచుండేనే మీరు నిరాటంకంగా దూమపానం చేయవచ్చును, ఆధ్యాత్మికమైనవి, కర్మక్రియలు యదా విధిగా జరిపేసమయాలందు దూమపాన నిషేధం అత్యుత్తమం.
దూమపానమునకు బహూకరించుటకు మంచి ఆహ్లాదకరమైనది
పనామా
Panama 20 CIGARETTES
ఇవి చివరి ధనువరకూ నిలుచు
ప్రత్యేక సంప్రదాయ కర్తలు, గోల్డన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ మద్రాసు-36.
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ
GT 613 TEL. Green' Advtg.

ఫస్టో నారాజా! ఫస్టో
ఆకెస్టో వక్కెస్టో అమైన చూస్టో!
సీకట్లో సిన్నదాన్ని యిడిసి పోకుమా!
న్యాయానికి కాలంకాదు సామరంగా!
శ్రీ విజయగోపాల్ వారి
"చిట్టి తమ్ముడు" చూడండి
REVATHI
దర్శకత్వం: తిలక్ * సంగీతం: పెండ్యాల
పూర్ణా రిలీజ్

భద్రతకు, మన్నికకు
ఛాంపియన్
రోలింగు షట్టర్లు
వాడండి.
తయారుచేయువారు:
చోడే అప్పారావు & సన్స్
Manufacturers of Small scale Sugar Plants etc
పోస్టు బాక్సు నెం. 8, కాకినాడ (A. P.)
SWASTIK

ఇంక్ అనకండి...

క్వింక్

అని అడగండి!

క్వింక్ ఒక్కటే పార్కర్-X మ గలిగియున్న పేరా-పిపెన్ కైన ఉత్తమము. కాపాడును.

అంతటగానూ లభ్యమగు చోటులు:

చెల్‌పార్క్ కంపెనీ లిమిటెడ్

గిండి, మద్రాసు 32.

ఆంధ్రదేశంలో పిత్కలాగా కోరంటే పెన్నంత ఎత్తిన ఉత్తమ పార్కర్ పెన్ కంపెనీ వారిది.

పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ పరియైన చర్యనుగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు ఇష్టమగు ఒక పువ్వుపేరుగాని, మీరు రాయు లేదీ, నెల వివరములున్నూ, మీ పరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి. జ్యోతిశ్శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోని మీయొక్క అదృష్టము, లాభ నష్టములు, జీవిత మార్గము, మీ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచివెద్దలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్రవ్యలాభము మొదలగువానిని గురించి సవిస్తరముగా మాసవారీగా వ్రాసి రు. 1.25 న. పై. లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి.పి. ఛార్జీలు ప్రత్యేకం). దుష్ప్రభావము లేనైనా ఉన్న శాంతివిధానం తెలుపగలము. వివరములు మాపూచీపైన పంపబడును. మా భోగట్టా తప్పిగా లేనిపక్షాన పైకము వాపసు. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. Dev Duti Shastri, Raj Jyothish (AP); JULLUNDUR CITY.

పశ్చిమగోదావరి జిల్లాపరిషత్, ఏలూరు

టెండరు నోటీసు 7/62 తేది 29-12-62

ఈదిగువ నుదహరింపబడిన పనులకు సీలువేసిన టెండర్లు తే 19-1-63 ది సాయంకాలము గం॥ 4-00 వరకు ఏలూరిలోని పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు గారిచేత తీసుకొనబడును. పదరు టెండర్లు అదేరోజున సా॥ 4-15 గంటలకు తెరువబడును.

టెండరు చేయదంచినవారలకు టెండరు షెడ్యూలు 15-1-63 నుండి 18-1-63 వరకు ఆఫీసు పనిచేయుకాలమున ఆయాపనుల కెదురుగా 4 వ కాలములో నయోదుచేసిన ఖరీదు "జిల్లా పరిషత్ జనరల్ ఫండ్సుకు" జమకట్టిన ట్రెజరీ చలానులోనూ దరఖాస్తు పెట్టిన వారలకు యివ్వబడును.

ఈసొమ్ము ఎట్టిపరిస్థితులలోను వాపసు యివ్వబడదు.

ఈ కాంట్రాక్టుపద్ధతి లంప్‌సమ్ పద్ధతి అయివున్నవి.

ఏవిధమయిన కారణము తెలియచేయకుండగనే ఏ టెండరుగాని అన్ని టెండర్లుకాని రద్దు చేయు అధికారము ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగార్కి కలదు.

టెండరుదార్లు తమరేట్లు నయాపైసల లెఖలోను అంకెలలోను, అక్షరములలోను కూడా వ్రాయవలయును.

వ. నెం.	పని పేరు	కాంట్రాక్టు పద్ధతి	టెండరు షెడ్యూలు ఖరీదు	ప్రథమ దరావతు సొమ్ము	పనిపూర్తి చేయు కాలము
			రు.	రు.	
1.	కొవ్వూరు — వాడపల్లి రోడ్డు (నయా)లోగుమ్మి చేయులూరును అభివృద్ధి చేయుటకు	షెడ్యూలు ఎల్. ఎస్.	25-50	2900	8 నెలలు
2.	ఉనగట్లనుండి — కలవల పల్లికి రోడ్డు వేయుటకు మెటలింగు చేయుటకు	షెడ్యూలు ఎల్. ఎస్.	25-50	4610	12 నెలలు
3.	పడివేదలనుండి వాడపల్లి (మల్లవరంనుండి వాడపల్లి) రోడ్డు మెటలింగు చేయుటకు	షెడ్యూలు ఎల్. ఎస్.	25-50	2980	8 నెలలు

పశ్చిమ గో॥ జిల్లా పరిషత్, ఏలూరు. } (సం) పి. ఎతిరాజులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు,

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

టెండరు నోటీసు

ఈ క్రింద వివరించిన పనులకు వేరు వేరు కవర్లలో సీలువేసిన టెండర్లు నూపరింటెండింగ్ ఇంజనీరు, ఎ పి ఎస్ ఆర్ టి సి., ముషీరాబాద్, హైదరాబాద్, వారిచే వారి ఆఫీసునందు 17-1-1963 తేదీన సా॥ 3 గంటలవరకు పి. డబ్ల్యు. డి., హైవేస్, రైల్వే, మునిసిపాలిటీసులందు రిజిస్టరైయున్న కంట్రాక్టర్లవద్దనుండి అందుకొనబడి, అదే దినమున సా॥ 3-30 గంటలకు తెరువబడును.

వ. నెం.	పనిపేరు	కాంట్రాక్టు నమూనా	టెండరు షెడ్యూలు ఖరీదు	ఎర్నెస్టు సొమ్ము డిపాజిటు రూపం	టెండరు షెడ్యూలు జారీకి ప్రారంభతేది
			రు.	రు.	
1.	కర్నూలుజిల్లా, ఎమ్మిగనూరునందు గారేజికై మేసనరీ పనుల నిర్మాణం	K2	5-10	1140	7-1-63
2.	కర్నూలుజిల్లా, ఆదోనియందు గారేజికై మేసనరీ పనుల నిర్మాణం	K2	5-10	882	-డిటో-
3.	ఆళ్ళగడ్డ బస్ డిపోవందు కొన్ని అయిటములు పనుల నిర్మాణం	K2	5-10	840	-డిటో-
4.	ఆళ్ళగడ్డయందు గ్యారేజికై మేసనరీ పనుల నిర్మాణం	K2	5-10	1210	-డిటో-
5.	ఆళ్ళగడ్డవద్ద 7'-0" ఎత్తు కాంపౌండ్ గోడ, గేటు స్తంభాలు కట్టుట, కాంపౌండ్ గోడపై ముళ్ళకంచె వేయుట	K2	5-10	471	-డిటో-
6.	ఆళ్ళగడ్డయందలి డిపోయార్డునకు మొఱము, మెటలు వేయుట, సోలింగు చేయుట	K2	5-10	682	-డిటో-
7.	ఆత్మకూరులో కొన్ని అయిటముల పనులు చేయుట	K2	5-10	882	-డిటో-
8.	ఆత్మకూరులో గేరేజి మేసనరీ పనులకు	K2	5-10	1142	-డిటో-
9.	ఆత్మకూరులో 7'-0" ఎత్తు కాంపౌండ్ గోడ, గేటు స్తంభాలు కట్టుట, కాంపౌండ్ గోడపైన ముళ్ళతీగ వేయుట	K2	5-10	423	-డిటో-
10.	ఆత్మకూరు డిపోయార్డునకు మొఱము, మెటల్ వేయుట, సోలింగ్ చేయుట	K2	5-10	313	-డిటో-
11.	ఆదోని బస్సు డిపోవద్ద డిపో ఆఫీసులు కట్టుట	K2	5-10	632	-డిటో-
12.	నరసాపూరు డిపోవద్ద కొన్ని అయిటముల పనులు చేయుట	K2	5-10	3057	-డిటో-
13.	విజయవాడ వల్కనైజింగ్ షాపునకు స్టెర్ రీట్రేడింగ్ షాపునకు సివిల్ వర్క్సు నిర్మాణము	K2	5-10	3162	-డిటో-

టెండరు షెడ్యూళ్లు కావలసినవారు రూపాయి లేక సమానమైనదిగా రు 5-10 న. పై. ఒక్కొక్క సెట్టునకు చెల్లించి పనిదినములలో యేనాడైనా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎ పి ఎస్ ఆర్ టి సి, గుంటూరు, లేక అసిస్టెంటు ఇంజనీరు ఎపిఎస్ ఆర్ టిసి, కర్నూలు వారినుండి. 1నుండి 11వరకుగల అయిటములకు పొందవచ్చును. లేక 12,13 అయిటములకు పొందిన టెండరు షెడ్యూళ్ళను నూపరింటెండింగు ఇంజనీరు, ఎపి ఎస్ ఆర్ టి సి, ముషీరాబాద్, హైదరాబాద్, మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఎ పి ఎస్ ఆర్ టి సి ఏలూరు వారి నుండిగాని పొందవచ్చును. 1 నుండి 11 అయిటముల డ్రాయింగులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఎ పి ఎస్ ఆర్ టి సి., గుంటూరు వారిపద్దను, 12, 13 అయిటములకు నూపరింటెండింగ్ ఇంజనీరు, ఎ పి ఎస్ ఆర్ టి సి., ముషీరాబాద్, హైదరాబాద్ మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎ పి ఎస్ ఆర్ టి సి, ఏలూరు వార్లపద్దను, ఆఫీసు పనిదినములో చూడవచ్చును. ఎర్నెస్టుసొమ్ము డిపాజిటుగా పంపని టెండర్లు అంగీకరింపబడవు.

హైదరాబాద్ (ఎ పి) తేది 27-12-62 } (ఎం. వి. సూర్యప్రకాశం) నూపరింటెండింగ్ ఇంజనీరు.

20 అడుగుల కొండచిలువ

పెంచల నరసింహస్వామి ఆలయ సమీపంలో హతం

నెల్లూరు, జనవరి 1: ఇక్కడికి పదమరగా 40 మైళ్ళలోని పెంచలకోనలో ఒక చింత చెట్టుపోడెరో 20 అడుగుల పొడవున్న పెద్ద కొండచిలువ (పాము) కనిపించింది.

పెంచల నరసింహస్వామి ఆలయ పూజారులు సందర్శంగా, యీ చింతచెట్టును సమీపిస్తుండగా యీ పాము కనిపించింది. పామునుచూచిన కూలీలు భయపడి పారిపోయారు.

అప్పుడు వెంటనే ఒక బ్రాహ్మణుడు ముందుకొచ్చి నరసింహస్వామికి హారతి యిచ్చి చెట్టు కొట్టవలసిన అనివార్యపరిస్థితులకు మన్నించవలసిందిగా ప్రార్థన చేశాడు. ఆ తరువాత కొండచిలువను చంపి, దహన సంస్కారం జరిపారు. కొండచిలువ మేకపిల్లలు చిన్న చిన్న దూడలను, మనుషులను కూడా మింగుతుంది. (స్వ. వి.)

దొంగతనంలో కొత్త పద్ధతి

త్రివేంద్రంలో ఒకని అరెస్టు

త్రివేంద్రం, జనవరి 1: క్రొత్త పద్ధతిలో దాదాపు 24 వేల రూపాయల సొమ్మును దొంగలించి పరారీ అయిపోయినవారిలో ఒకనిని త్రివేంద్రం పోలీసులు నిన్న అరెస్టుచేశారు. ఇతడు పెద్ద దొంగలముఠాలో ఒకడని, పోలీసులు భావిస్తున్నారు. తక్కినవారిని పట్టుకోడంకోసం ప్రయత్నిస్తున్నారు.

ఈ దొంగలు కొంత బంగారాన్ని నగరంలో ఒక వర్తకుడికి అమ్ముతున్నారని అది దొంగ బంగారం అని ఆ వర్తకునికి ఈ దొంగలు చెప్పారట. అతడు ఆ బంగారాన్ని కొనమాడగా నమ్మునుచూపించి, అతనిదగ్గర 250 తులాలకు 24 వేలు బేరం ఆడి, బంగారాన్ని నగరంలో వున్న ఒక చెరువు దగ్గర ఇవ్వడానికి ఏర్పాటు చేసుకొన్నారట. వర్తకుడు ఆ మొత్తంతో ఆ చెరువు దగ్గరకురాగా, దొంగలు ఆ డబ్బు పుచ్చుకొని "బంగారం" అతనికి ఇచ్చేలోగానే అదేముఠాకు చెందిన మరికొందరు దొంగలు వచ్చి వారిమీద పడ్డారట. ఆ సమయంలో దొంగలు "బంగారాన్ని" చెరువులో పారవేసి, డబ్బులో పరారీ చిత్తగించారట.

అది పోలీసులదృష్టికిరాగా, వారు చెరువులో బంగారంకోసం వెదికించారు. అందులో దొంగలు పడవేసిన సరుకు దొరికింది గాని, అది బంగారం కాదు. బాగా ఏ.

ఆబ్కారీమంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు ఈనెల 25 వ తేదీన కృష్ణాజిల్లా కొండపల్లిగ్రామం వచ్చినప్పుడు గవర్నమెంటు భాజీ జనాబ్ సయ్యద్ అమీరుల్లా హుస్సేన్ అధ్యక్షతను సభజరిగింది. శ్రీ భాజీ 1116 రూ.ల విరాళాన్ని జాతీయరక్షణ నిధికి ఇచ్చారు.

ఇడ్లీలపై గాంధీజీ మక్కువ

హైదరాబాద్, జనవరి 1: "గాంధీజీకి ఇడ్లీలు అంటే ఇష్టమని, రోజూ నాలుగైదు ఇడ్లీలు తీసుకునేవారని అనేక మందికి తెలియని యదార్థ మొకదానిని కేంద్ర ఆహార మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ వాణిజ్య మండలుల సమాఖ్యలో మాట్లాడుతూ పుట్టినిచ్చే ఆహారవిలువను ప్రచారము చేయడము అవసరమని ఆయన అన్నారు. ఆవిరిమీద వండిన బియ్యం, మినుము కలిసిన ఇడ్లీలు చేలికగా అరిగి ఆరోగ్యమునకు మంచిదైనందున గాంధీజీకి ఇడ్లీలు అంటే మక్కువ ఎక్కువ అయిందన్నారు.

కాకినాడ రంగరాయ వైద్యకళాశాల భవిష్యత్

ముఖ్యమంత్రి సలహా: పత్రికల్లో వచ్చిన వార్తలు సరికావని కాలేజి డైరెక్టరు ప్రకటన

కాకినాడ, జనవరి 2: స్థానిక రంగరాయ వైద్య కళాశాలను కొన్ని సంవత్సరాల పాటు ప్రైవేటు సంస్థగానే నటపవచ్చునని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి కళాశాల పాలకవర్గానికి సలహా యిచ్చారని డా॥ ఎం. వి. కృష్ణారావు తెల్పుతున్నారు.

డా॥ కృష్ణారావు వైద్య విద్యామంత్రుని రంగరాయ వైద్య కళాశాలకు డైరెక్టరు. రంగరాయ వైద్య కళాశాలను త్వరలో ప్రభుత్వం తీసుకుంటుందని 'ఆంధ్రపత్రిక' 'హిందూ'లో పడిన వార్తలను గూర్చి అడిగిన సందర్భంగా డా॥ కృష్ణారావు యింకా యిలా చెప్పారు.

"పూర్తిగా వాస్తవ విరుద్ధాలైన అలాంటి వార్తలు పత్రికల్లో పడటము చాలా విచారకరము.

రంగరాయ వైద్యకళాశాల పాలకవర్గం, కళాశాల బడ్జెట్, యితర అభివృద్ధి కార్యక్రమాలు పరిశీలించేందుకు హైదరాబాద్‌లో ప్రభుత్వ సచివాలయంలో డిశంబర్ 14 న సమావేశమైనది. కళాశాల పాలకవర్గం సభ్యులను, అధ్యక్షుడు శ్రీ ఎం. హరిశ్చంద్ర ప్రసాద్‌ను ముఖ్యమంత్రి డిశంబర్ 15 వ తేదీన శాసనసభ భవనంలోని తన గదిలో కలుసుకున్నారు. అప్పుడక్కడ ఆరోగ్యశాఖామంత్రి, ఆరోగ్యశాఖ కార్యదర్శి, వైద్యశాఖ డైరెక్టరు, పాలకవర్గంలోని విశ్వవిద్యాలయ ప్రతినిధులు ఇద్దరూ—డా॥ పి. నరసింహారావు, డా॥ లక్ష్మీరాజు సుబ్బారావుగార్లు ఉన్నారు. కళాశాల అభివృద్ధిని వివరంగా సమీక్షించి వినిపించిన తరువాత ముఖ్యమంత్రి తమ సంతృప్తిని వెల్లడించారు. ప్రైవేటు విద్యాసంస్థగా కళాశాలను 10 సంవత్సరాలపాటు నడపవచ్చునే తలంపును వ్యక్తపరచారు. విద్యార్థులను చేర్చుకునే విషయంలో పరిగణకు తీసుకునే కనీస ప్రమాణము ఒకే విధంగా వుండేట్లు చూడాలని, రు 5 లక్షలు గ్రాంటు ఎప్పుడు యివ్వబడినా కేంద్ర ప్రభుత్వం సిఫార్సు చేసిన విద్యార్థులను 5 మంది కంటే ఎక్కువ చేర్చుకోరాదని, ఆ 5 మంది విద్యార్థులు కూడా కేంద్ర ప్రభుత్వ సరిపాలనాధీన ప్రాంతాల వారై వుండేట్లు చూడాలని ముఖ్యమంత్రి సలహా యిచ్చారు.

రంగరాయ వైద్యకళాశాలపట్ల ఆంధ్ర విశ్వవిద్యాలయం వైఖరికి సంబంధించపడిన వార్త కూడా నిరాధారమైనది. ఈ ఏడాది కళాశాలను రెండు విశ్వవిద్యాలయ సంఘాలు సందర్శించి, చేసిన సిఫార్సులను విశ్వవిద్యాలయ సిండికేట్ ఆంగీకరించి, ఆంధ్ర యూనివర్శిటీ ఎం. బి. బి. ఎస్. కోర్సుకుగాను కళాశాలకు అనుబంధతను యిచ్చింది. రంగరాయ వైద్యకళాశాల ప్రైవేటు యాజమాన్యం క్రింద స్వచ్ఛంద వైద్యకళాశాలగా నడపబడటానికి ఏలాటి ఆటంకమైనా లేదు. అసంతృప్తినిగాని విశ్వవిద్యాలయ అధికార్లు వెల్లడించలేదు.

విద్యార్థులను చేర్చుకునే విషయం 1962 జూలైలో చేర్చుకోబడిన 100 మంది విద్యార్థులలో 65 మంది ప్రీయూనివర్శిటీ పరీక్షలో 60 శాతానికిపైగా మార్కులు తెచ్చుకున్నవారే. ఇందునుబట్టి చేర్చుకోబడిన విద్యార్థుల విద్యాప్రమాణాలు సంతృప్తికరంగా ఉన్నవనేది స్పష్టము: అసలు విషయమేమంటే ఆర్థికవిధాల అర్హులైన విద్యార్థులకు ప్రభుత్వ వైద్యకళాశాలలో ప్రవేశం లభించడం కష్టమైపోయింది. ఉభయగోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలనుండి, వైద్యకళాశాలలో ప్రవేశము గోరే విద్యార్థులు పోటీపడటమే యిందుకు కారణం. అందుచేత స్వచ్ఛంద (ప్రైవేటు) వైద్యకళాశాలకు మద్దతునిచ్చేందుకు ఆ విద్యార్థుల తలిదండ్రులు విరాళాలిస్తూ ముందుకు వస్తున్నారు. వారి పిల్లలను డాక్టర్ కోర్సులు చదివించుకునేందుకు అవకాశాన్ని పొందుతున్నారు."

తుని మునిసిపాలిటీ, తుని

తే 10-12-62 ది ఆంధ్రపత్రిక 2 వ పేజీలో డబుల్ బార్ రెమింగ్‌టన్ రేండ్ ఇంగ్లీషు టైప్‌రైటర్ సరఫరాకై ప్రకటించిన టెండరు తాలూకు టెండర్లు 10-1-63 లేదీ వరకు అందుకొనబడును.

ఎన్. జె. సుందర్రావు, కమిషనరు.

హెచ్చరిక

మదనపల్లి తాలూకా, ముదిపేడుమట్లి వారి పల్లి గ్రామాలలో యీ క్రిందకనిన అసామి పూర్వీకుల ఇనాం శ్రేత్రాలు బహుకాలంక్రిందట నమ్మాని సుబ్బయ్య పగ్గేరాలవల్ల భూములు శ్రేత్రకుమలు చేసుకొని ఆ లాగాయితి పట్టా ట్రాన్సుఫరు పొంది కొన్నవెల్లించి అనుభవించుచున్నారు. నమ్మాని కేశవయ్య కుమార్లు నింటనుబుబ్బయ్య, శేషయ్య, నమ్మాని క్రిష్ణయ్య కుమారుడు సుబ్రమణ్యయ్య వీర్లకు యీ భూములలో హక్కు అనుభవములేదు. వీర్లవల్ల నష్టము జరిగినచో ఎవరుగాని విక్రయించుకొనగూడదు. విక్రయించుకొన్న వెల్లనేరవు.

ఎమ్. రామచంద్రారెడ్డి
శీతి. చిన్నరెడ్డెప్పి, దయ్యాల కిట్టారెడ్డి

క్రీడారంగం

సంతోష్ ట్రాఫీ:

సెమీఫైనల్‌లో బెంగాల్: కేరళపై సునాయాస విజయం

గోల్‌కీపర్ తంగరాజ్ గోలుకొట్టిన విచిత్రం

బెంగుళూర్, జనవరి 1: సంతోష్ ట్రాఫీకి యిక్కడ జరుగుతున్న జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్ షిప్ పోటీలో బెంగాల్ జట్టు, కేరళను కేవలం చిన్నపిల్లలను ఆడించినట్లు ఆడించి అయిదు గోలులతో సెమీఫైనల్‌లో ప్రవేశించింది: కేరళ ఒక్కగోలు కూడా చేయలేకపోయింది.

ఇప్పటికి బెంగాల్ జనవరి 4 లేదా 6 వ మహారాష్ట్రతో పోటీచేస్తుంది. కొత్త సంవత్సరం సెలవురోజున నేడు పెద్ద జనసమూహం యీ ఆట చూచారు. ఆఖరుకు బెంగాల్ గోల్ కీపర్ తంగరాజ్ గూడా ఒకగోలు కొట్టారంటే దిగ్దంతుల్లాంటి బెంగాల్ ఆటగాళ్లు, కేరళను ఏవిధంగా ఆడించింది బోధపడుతుంది. కేరళకు వ్యతిరేకంగా యివ్వబడిన ఒక పెనాల్టీని తంగరాజ్ ఖచ్చితంగా గోలుక్రింద మార్చారు.

బలరామ్ నిజంగా కెప్టెన్ ఆడవలసిన ఆట ఆడారు. ఆయన పీల్డు అంతా కలయ తిరుగుతూ పాటి ఆటగాండ్రను ఊటమిన్చూ, అవసరమైనప్పుడు బంతిని స్వయంగా తానే వినియోగించుకున్నారు.

ఈ విధంగా బలరామ్ రెండుసార్లు గోలు కొట్టారు. బెంగాల్ జట్టు. తలుచుకుంటే యింకా చాలసార్లు గోలు కొట్టగలిగేవారని గూడా యీ ఆటనుబట్టి అనిపించింది. కేరళకు అసలు బంతిని గోలుకింద మార్చే శక్తియే తెలిసినట్లు లేదు. వారి రక్షణపాటవం గూడా అంతంతమాత్రంగానే ఉంది. రంగంలో బెంగాల్ ఆటగాళ్ల అద్భుతపాకడల ముందువారు నిలబడలేకపోయారు. కేరళగోల్ కీపర్ ముస్తఫా పాపం, చాలసార్లు గోలుకాకుండా బంతికి అడ్డుపడ్డారుగాని ఒక చెంప అవతలనుంచి నెట్టుకొని వస్తున్న బ్రహ్మాండమైన సత్తి డికితనతో ఆటగాండ్రు నిలద్రొక్కుకోలేక విరుచుకుపడిపోతున్నప్పుడు ఆయనికి ఏమీచేయలేకపోయారు. విశ్రాంతికి ఒకనిముషం ముందు ఆయనస్థానే కృష్ణన్‌నాయర్ వచ్చారు గాని అప్పటికే బెంగాల్ మూడుసార్లు గోలు చేసింది.

ఆట తిరిగి ప్రారంభమైన రెండు నిముషాలకు బెంగాల్ మళ్లీ విజృంభించింది. బలరామ్ యింకో గోలుకొట్టారు. (4-0) ఆతరువాత 20 నిముషాలు బెంగాల్, కేరళను పిల్లలీండ జమకట్టి ఆటో ఆషామాషీగా ఆడసాగింది. 26 వ నిముషంలో ఫౌల్ చేసినందుకు తంగరాజుకు పెనాల్టీ తీసుకునే అవకాశం వచ్చింది. ఆ అవకాశాన్ని ఆయన వృథాపోనీయలేదు. బుల్లెట్‌లాంటి ఒక్కతన్నుతన్నేసరికి బంతి కాస్తా వెళ్లి నెట్‌లోపడ్డది (5-0).

జట్లు: బెంగాల్—తంగరాజ్, రహ్మాన్ అరుణ్ ఘోష్, ఎం. బెనర్జీ, ఎం. కెంపయ్య, రన్‌బహదూర్, దీపూదాస్, ఎస్. నందీ, బాలు, బలరామ్ (కెప్టెన్); అరుమైనాయగం

కేరళ: ముస్తఫా, సుదేవన్, రాధాకృష్ణన్, (కెప్టెన్) బాలకృష్ణన్, ఇంద్రబలన్, సత్యీదన్, పీ. ఏ. జార్జి, శ్యాంసుందర్, చిదానందం, హరిదాస్, పాపచన్.

రెఫరీ: పీ. డి. పార్థసారథి (మద్రాసు).

248 కి ఆస్ట్రేలియా ఆలవుట్

ఇంగ్లండ్‌లో రెండవటెస్టు

మెల్బోర్న్, జనవరి 2: ఇంగ్లండు తో యిక్కడ జరుగుతున్న రెండవటెస్టులో న్యూజిలాండ్‌వారు నేడు ఆస్ట్రేలియా 248 పరుగులకు అంతా అవుటైనారు.

టీ వేళకు ఏడువికెట్లు నష్టానికి ఆస్ట్రేలియా 212 పరుగులు చేసింది.

స్కోరు వివరాలు: ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్ 316 (లారీ 52, టిట్మస్ 43క. నాలుగు.)

ఇంగ్లండ్ మొదటి ఇన్నింగ్స్: 531, (కూడ్రే 113, డెక్స్టర్ 93, డివిడ్సన్ 75 కు ఆరు.)

ఉత్తర మండలం గెలుపు

దులీప్‌సింగ్‌జీ ట్రాఫీ

కలకత్తా, జనవరి 2: దులీప్‌సింగ్ ట్రాఫీకి యిక్కడ జరుగుతున్న క్రికెట్ పోటీలోన్న ఉత్తర మండలం వది వికెట్లు తో తూర్పు మండలాన్ని ఓడించింది.

ఈ ఆట 63 నిముషాలసేపు నడిచింది. ఇంతకు ముందు 20 నిముషాలసేపు జరిగిన ఆటలో తూర్పు మండలం 139 పరుగులకు అంతా అవుటైనారు.

మాడిపాడులో స్కూళ్ళ ఆటల పోటీలు

మాడిపాడు, డిసెంబర్ 29, బాపట్ల జిల్లా సెకండరీ పాఠశాలల విద్యార్థుల ఆటల పోటీలు, మద్దిపాడు జిల్లా పరిషత్ హయ్యర్ సెకండరీ పాఠశాలయందు పూర్తిచేయబడినవి. మద్దిపాడు బ్లాక్ సమితి ఉన్నతాధికారి శ్రీ పీ. వెంకయ్యనాయుడు బహుమతులు అందజేశారు. కార్యదర్శి అభినందనలతో సమావేశము జయప్రదముగా ముగింపబడినది.

గెలుపొందిన పాఠశాలలు: కబాడి (సీనియర్స్) యం. హెచ్. ఎస్. పేరాల, కబాడి (ఇంటర్స్) (జూనియర్స్) జెడ్. పి. హెచ్.ఎస్ నిడుబ్రోలు, కోకో (సీనియర్స్) (ఇంటర్స్) (జూనియర్స్) ఎస్. హెచ్. ఎస్. ఒంగోలు, వాలీబాల్ (సీనియర్స్) (ఇంటర్స్) జడ్. పి. హెచ్. ఎస్.అమ్మనబ్రోలు, ఎస్.హెచ్. ఎస్. ఒంగోలు, బాడ్మింటన్ (సీనియర్స్) జడ్. పి. ఎస్. పి. ఎస్. రేపల్లె, బాడ్మింటన్ (ఇంటర్స్) ఎస్. హెచ్. ఎస్. రేపల్లె, సాఫ్ట్ బాల్ (సీనియర్స్) (ఇంటర్స్) ఎస్.హెచ్.ఎస్. ఒంగోలు బాస్కెట్ బాల్ (సీనియర్స్) జడ్.పి. హెచ్. ఎస్. చినగంజాము ఫుట్ బాల్ (సీనియర్స్) ఎస్. హెచ్. ఎస్. పేరాల, ఫుట్ బాల్ (సీనియర్స్ రన్నర్స్) ఎస్. ఎ. హెచ్. ఎస్. బాపట్ల.

బాలికలు: త్రోబాల్ గూడవల్లి టెన్నికాయట్ గూడవల్లి.

ఉపాధ్యాయులు: బాడ్మింటన్ 5 గురు స్కూటవర్టుపురం.

జాతీయ గీతమునందు గెలుపొందినవారు: జడ్ పి. హైయర్ సెకండరీస్కూలు మద్దిపాడు 100 మీటర్లు (సీనియర్సు) కె.క్రిష్ణమూర్తి బాపట్ల రికార్డు 12-3 సెకండ్లు 200 మీటర్లు (సీనియర్సు) టి. వి. వరప్రసాదరావు బాపట్ల రికార్డు 27 సెకండ్లు 400 మీటర్లు (సీనియర్సు) ఎస్. ఆర్. కె. మూర్తి బాపట్ల 1 ని 3 సెకం. 800 మీటర్లు (సీనియర్సు) డి.వి. సుబ్బయ్య సంతనూలపాడు. 2 ని. 44 సె. 110 మీటర్లు హర్డిల్స్ (సీనియర్సు) డి. తిరుపతి రాయుడు, బాపట్ల, పోలువాల్టు (సీనియర్సు) బి. భాస్కరరావు, భూపిపూడి, జావిలన్ (సీనియర్సు) యం. వెంకటేశ్వర్లు, నిడుబ్రోలు, హైజంపు (సీనియర్సు) యం. డి. కరీంబేగ్, బాపట్ల, డిస్కస్ త్రో (సీనియర్సు) ఎం. వెంకటేశ్వర్లు, చీరాల, లాంగ్ జంపు (సీనియర్సు) ఎస్. డి. ఇమాం షరీఫ్, ఒంగోలు షాట్‌పట్ (సీనియర్సు) డి. సుబ్బారావు, పచ్చల తాడిపర్రు 4+100 మీటర్లు రిలే (సీనియర్సు) బాపట్ల.

న. సామూహ్యరిలాలికలు: 75మీటర్లు (సీనియర్సు) గంగవరం, 50 మీటర్లు హై. ఎస్. ఎల్. కుమారి చివ్వగంజాం, లాంగ్ జంపు కె.వసుంధర నిడుబ్రోలు, బాల్ త్రో కుమారి చినగంజాం రిలే ఒంగోలు.

తిరువేంద్రం, జనవరి 1: నైజీరియా భారత టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలో మద్రాసు ఆటగాడు ఎ. ఆర్. బాలసుబ్రహ్మణ్యం, పురుషుల సింగిల్స్‌లో విజయం సాధించారు. కేరళ ఆటగాడు ఎ. కృష్ణన్‌ను ఆయన 6-3, 6-2, 6-3 సెట్లతో ఓడించారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

శుక్రవారం, జనవరి 4

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ (విజయవాడ నుండి రిలే) 6-35 కార్యక్రమ వివరణ 6-45 భక్తిరంజని: సంప్రదాయిక దేవీ కీర్తనలు 7-15 నేటి విశేషం 7-20 గాంధీ మార్గము 7-30 హిందూస్థానీ సంగీత శిక్షణ: రాగ్ పూర్వికల్యాణి 7-45 మహమ్మద్ నజీర్: తుమ్రీ 8-15 హిం. వా. 8-30 ఎ. గోపాలం 9. వార్తాసంగ్రహం 9-05 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే) 12-10 మాధ్యమిక పాఠశాలలకు 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే) 1. స్త్రీల ప్రసార (హిందీ) 1-30 మహమ్మద్ నజీర్: తుంఠీ, ద్రాదా 2. బి పరె 2-10 ఉ. వా. 2-20 బి పరె 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6. స్థానిక ప్రకటన 6-05 ప్రాం. వా. 6-20 మరాటీ త్రోలకు 7-15 గాంధీవాణి 7-30 ఉ. వా. 7-45 సంగీత కచేరీ (మద్రాస్‌నుండి రిలే) 8-55 నేటి ముఖ్యాంశాలు 9-15 ఢిల్లీనుండి రిలే 9-30 విజయవాడపరె 9-45 రేశ్ తుమ్ హో దేశ్ మైరా హూ: హిందీ నాటిక 10-15 మహమ్మద్ నజీర్ వండనాన్: తబ్లా 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

(89.42 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ పరె 7-45 ప్రసార సమాప్తి.

(49.02 మీటర్లు)

8 ఎ పరె 9-05 ప్రసార సమాప్తి.

(42.02 మీటర్లు)

మ॥ 11-40 ఎ పరె 12-10 వి. సరస్వతి: వీణ 12-30 ఎ పరె 1 వి. సరస్వతి: వీణ 1-30 ఎ పరె 2 వాతావరణ సూచన 2-50 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

సా॥ 6 ఎ పరె 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 జయభేరి రూపకము 7-45 ఎ పరె 9-15 వీధోరిక: వాద్యచిత్రం నిలయ విద్యార్థులు 9-30 ఎ పరె 10-35 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 ప్రసార తరంగిణి 6-45 భక్తిరంజని హైదరాబాద్ నుండి రిలే 7-15 నేటి విశేషం 7-20 గాంధీ మార్గము 7-30 గాత్ర సంగీతం 8-15 హిం. వా. 8-30 హైదరాబాద్ పరె 9-00 వార్

పంజాబ్ మంత్రివర్గం తగ్గింపు

22 మందికి ఉద్వాసన

చండీగడ్, జనవరి 1 : పంజాబ్ ముఖ్యమంత్రి ప్రతాప్‌సింగ్ కైరాన్ ఇవాళ తన మంత్రివర్గం సంఖ్యను 31 నుంచి 9కి తగ్గించారు. ఇద్దరు మంత్రులను, మొత్తం 9మంది సహాయమంత్రులను, 10 మంది ఉప మంత్రులను, ఒక పార్లమెంటరీ కార్యదర్శిని తొలగించారు.

ఒరిస్సాలో బియ్యం సేకరణ ధర

మణుగుకు రు 16-70 న.పై.

(స్వకీయ విలేఖరి)

భువనేశ్వర్, డిశంబరు 31:బోకు వ్యాపారస్తులనుంచి 'లెవీ' క్రింద ఖరీదు చేసేందుకు బియ్యానికి క్వింటాలుకు రు 16-70 న.పై., మణుగు వడ్లకు రు 9-81 న.పైలుగాను ధరలు నిర్ణయించబడినవి. రైతులనుండి వడ్లు, బియ్యం కొనడానికికూడా ఈ ధరలే కనీస ధరలుగా వుంటాయి.

లక్నోలో సైనిక కళాశాల

లక్నో, జనవరి 1: లక్నోలో సైనిక కళాశాల స్థాపనకుగాను శ్రీ రాణా ప్రతాప్ సింగ్ విద్యావిషయక దర్శనిధివారు స్థలము, భవనాలు, 10 లక్షల రూపాయల ధనము ఇవ్వడానికి నిశ్చయించుకున్నారు. రాణా ప్రతాప్ పేర ఈ కళాశాలను నిర్మిస్తారు.

బీహార్, యు. పి. లలో విమానాశ్రయాలు

విస్తరణకు కేంద్రం నిర్ణయం

పాట్నా, జనవరి 1 : బీహార్, ఉత్తర ప్రదేశ్‌లోవున్న విమానాశ్రయాలలో చాలా వాటిని విస్తరించడానికి, ఆధునికంచెయ్యడానికి కేంద్రం నిశ్చయించుకున్నట్లు నిన్న కేంద్ర మంత్రి శ్రీ జగ్జీవనరాం వెల్లడిచేశారు.

చైనా దండయాత్రవల్ల ఏర్పడినపరిస్థితి కారణంగా ఇది జరుగుతున్నట్లుగూడా ఆయన తెలియజేశారు.

విమాన దళాధిపత్యంలో కొత్తపదవి

న్యూఢిల్లీ, డిసెంబరు 31 : విమానదళాధిపత్యంలో ఒక కొత్తపదవి సృష్టించబడింది. అది సహాయదళాధిపతి పదవి. ఇంతవరకూ ఉప దళాధిపతిగా వున్న డి. ఎ. ఆర్. నందాను ఈ కొత్తపదవికి నియమించారు.

అణ్వస్త్రపరీక్షలు : కృశ్చేవ్

వాషింగ్టన్, జనవరి 1: అణ్వస్త్ర పరీక్షలను గురించి సోవియట్ ప్రధానమంత్రి చెప్పిన మాటల్లో కొత్త ఏమీలేదని అమెరికా విదేశాంగశాఖవారు ప్రకటించారు.

దేశీయ వ్యవహారాలమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి దక్షిణభారత హిందీ ప్రచారసభ 27-వ స్నాతకోత్సవ సభలో ఉపన్యసించడానికి వచ్చినప్పుడు మద్రాసు విద్యార్థులు "ఆటోగ్రాఫుల" కోసం ఆయనను చుట్టుముట్టిన దృశ్యం.

నాగార్జునసాగర్ పోచంపాడులతో చరిత్రలో కొత్త అధ్యాయం ప్రారంభం

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనను ప్రారంభించేస్తూ శ్రీ పాటిల్ ఉత్కర్ష

గోదావరి, కృష్ణానదులను గూర్చి ఛలోక్తి

హైదరాబాద్, జనవరి 1 :

"కృష్ణా, గోదావరినదులంటే నాకు అభిమానము జాస్తి. కారణం అవి నా రాష్ట్రానికి చెందినవి" అని శ్రీ ఎస్. కె. పాటిల్ అన్నారు.

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనమును ప్రారంభిస్తూ నదీజల సంపదగూర్చి ప్రస్తావిస్తూ కృష్ణా గోదావరినదులనే కుమార్తెలకు తాను తండ్రివంటి వాడినని చెప్పారు. శ్రీ పాటిల్.

"ఈ కుమార్తెలు పెద్దవారై మిమ్ములను కట్టుకున్నారు. ఇప్పుడు అవి మీ సొత్తు అయినాయి. ఏమైనాచేసుకోవచ్చు మీరు" అని అధ్యక్షతవహించిన ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిని ఉద్దేశించి చమత్కారముగా శ్రీ పాటిల్ అన్నారు. (అంతా నవ్వారు.)

"ఈ బిడ్డలు (కృష్ణా, గోదావరి) మంచి ఇంటికి వెళ్లారు. నాగార్జునసాగర్, పోచంపాడులు పూర్తి అయినప్పుడు చరిత్ర మారిపోతుంది" అని కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి చెప్పారు.

వ్యవసాయం, పారిశ్రామిక రంగాలలో ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధికి మంచి అవకాశాలు వున్నాయనీ, అందులో వ్యవసాయానికి అవకాశాలు అనంతమని శ్రీ పాటిల్ అన్నారు.

శ్రీ పాటిల్ ఇంకా ఇలా అన్నారు : "ఈ శక్తిని వినియోగించుకొనుటకు దూరదృష్టి, ప్రేరణగల యువనాయకత్వముకావాలి. సంపదను పెంపొందించాంనే కోరికగలవారు రావాలి. ముఖ్యమంత్రి శ్రీసంజీవరెడ్డి కార్యశూరులు. వ్యవసాయదార్లకు ఆధునిక వ్యవసాయదక్షతులను నేర్పాలి. దినదినాభివృద్ధి అవుతున్న జనాభాకు కావలసినంత ఆహారమును వుత్పత్తిచేయడానికి వ్యవసాయంలో నవీనపద్ధతులు అనుసరించడము అవసరము. పరిశ్రమలకు వ్యవసాయానికి స్పర్థలేదు. పరిశ్రమంకు ప్రాతిపదిక, ఆధారము వ్యవసాయమే. నవదేశములో యూడువంతు పరిశ్రమలు వ్యవసాయాధారమైనవే" అన్నారు.

రక్షణనిధికి ఆంధ్రప్రదేశ్‌నుండి విరాళాలు ప్రోత్సాహకరముగా లేవని అంతకుపూర్వము ముఖ్యమంత్రి అన్ననిషయంపై నిరుత్సాహపడనవసరములేదని, పున్నదానిలో ఇచ్చేందుకు ఆంధ్రులు వెనుకబడరని శ్రీ పాటిల్ అన్నారు. దబ్బు ఇచ్చినదానికంటే పుత్పత్తిని ఎక్కువ చేస్తే చాలామంచిదని చెప్పారు.

ప్రారంభములో ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డి ప్రజలు పేదవారైనందున రక్షణనిధికి విరాళాలు ఇవ్వడములో ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాలతో పోటీపడలేకపోయిందని అన్నారు. అయితే రు 3½ కోట్లు అయినా వసూలు చేయడానికి తీవ్రంగా కృషిజరుగుతున్నట్లు తెలియజేశారు. ఆహారోత్పత్తిని అధికముచేసి ఆహారలోటును తీరిస్తే అంతకుమించిన రక్షణ కృషి లేదని తమ పర్యటనలో ప్రజలకు చెపుతూ వస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలియజేశారు.

పత్రికాగోష్ఠిలో శ్రీశాస్త్రి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 1 : నాగార్జునసాగర్ శ్రీశైలం ప్రాజెక్టులుఆంధ్రప్రదేశ్‌కు ప్రధానమైనవని, వాటికి ప్రాధాన్యం ఇవ్వక తప్పదని వాటిని కొనసాగించవలసి యున్నదని నాగార్జునసాగర్ పైనుని నాలా జరిగిందిగనుక దానిని కొనసాగించాలని నీటి ప్రాధాన్యాన్ని అవసరాన్ని గూర్చి ముఖ్యమంత్రి తమతో మాట్లాడారని కేంద్ర అంతరంగిక శాఖ మంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి ఇవ్వాళ పత్రికలవారితో మాట్లాడుతూ చెప్పారు.

కన్యాకుమారిలో జరిగిన దక్షిణ మండల రాష్ట్రాల సమావేశంలో దేశంలో ఏర్పడిన అత్యవసర పరిస్థితిదృష్ట్యా సరీరాక్షీణ్ల్రీదు తగాదాలు వాయిదా వేయాలని కేరళ ప్రభుత్వం సూచించినదని కేంద్రమంత్రి అన్నారు.

ఏదో అప్పటికప్పుడు యిచ్చే విరాళాలకన్నా దేశరక్షణనిధికి విత్యాదాయంలో కొంత నిష్పత్తిలో ఆదాయాన్ని దేశరక్షణనిధికి కేటాయిస్తే అది సహాయకారిగా వుండటమేగాక దృష్టిని నడలించకుండా వుంటుందన్నారు. దేశరక్షణకు ప్రత్యేకసన్నువేమైనా వేస్తున్నారా అనగా అవసంగతి ఆర్థికమంత్రితికి వదలివేద్దామని వెల నదిహేనులోజుల్లో బడ్జెటువస్తోంది కాదా అని కేంద్రమంత్రి అన్నారు.

పూర్వ సంస్థానాధీశులు కొందరు అడగటంతోనే అనుకున్నదానికన్నా హెచ్చు యిచ్చారని కొందరు తక్కువపడకు తగినట్లు విరాళాలు యిచారుగారని శ్రీలాల్ బహదూర్‌శాస్త్రి అన్నారు. దేశరక్షణకు ద్వితీయశ్రేణి నిర్మాణం అవసరమని ఆక్షమైగావున్న పట్టణాల్లో పౌర రక్షణ దళాలు ఏర్పడాలని గ్రామాల్లో పౌర సమితులు ఏర్పడాలని ఈ సందర్భంలో కేరళ మైసూరు చర్య తీసుకున్నవన్నారు. అంధ్రలో వచ్చే బడ్జెటు సమావేశంలోదే ఈ సందర్భంలో ఒకతీరు చేయబోతున్నారని మద్రాసు కూడా చేస్తుందని అన్నారు,

కటాంగాలో సమితి చర్యలు :

బ్రిటన్ విమర్శపై అమెరికా అధికారుల చిరాకు

థాంట్ పథకానికి సంపూర్ణ సహకారం: సమితి కార్యదర్శితో స్టీవెన్‌సన్ చర్చలు

వాషింగ్టన్ జనవరి 1 :

కాంగోలో సమితి అమలు జరుపుతున్న చర్యలపై బ్రిటిష్ ప్రభుత్వం చేసిన విమర్శ అమెరికా అధికారులకు నిన్న చిరాకు కలిగించింది.

"బలప్రయోగంతో రాజకీయ పరిష్కారం కుదిర్చేయత్నంగా" కాంగోలో సైనిక చర్యలు తీసుకొనటం నిరర్థకమని తేల్చుతూ బ్రిటిష్ విదేశాంగశాఖ ఒకప్రకటన చేసింది.

కొత్తగా పోరాటం ప్రారంభించింది కటాంగా సైనిక దళాలేకాని, సమితిదళాలు కాదన్న విషయాన్ని, శ్రీ సోంబే ఆ పోరాటాన్ని నిలుపలేకపోయారన్న విషయాన్ని లండన్ విస్మరించిందని అమెరికా అధికార వర్గాలవారు అంటున్నారు.

సమితి చర్యలను మొరటుగా ఖండించిన బ్రిటన్‌కు మొరటైన సమాధానమే ఇవ్వాలని వీరు భావిస్తున్నారు. ఆ ప్రాంతంలో సమితి తీసుకునే సైనికనిర్ణయం అక్కడి సైనికావసరాలనుబట్టి తీసుకోవాలా, లేక లండన్ ఆశించిన విధంగా తీసుకోవాలా ? అన్నదే ఇప్పుడు పరిశీలించవలసిన సమస్య.

సమితి స్థిరసంకల్పం

కాంగో విలీనీకరణకు ఉథాంట్ రూపొందించిన పథకాన్ని అమలుచేయాలని సమితి కృతనిశ్చయంతో ఉన్నదనీ, ఈ కృషిని అమెరికా హృదయపూర్వకంగా సమర్థిస్తుందనీ ఈ అధికారులు తెలియజేశారు. ఈ లక్ష్యసాధనకు శ్రీ సోంబే సహకరించదలిస్తే అందుకు అంతరాయమేమీ ఉండదు.

కటాంగాలో సమితి సైనికదళాలు విజయాలు సాధించినమాట నిజమే అయినప్పటికీ గెరిల్లాయుద్ధం సాగిస్తూనంటూ శ్రీ సోంబే, చేసిన బెదరింపును తత్తగ్గించి అంచనావేయటం తగదని అమెరికా అధికారులు భావిస్తున్నారు.

థాంట్ స్టీవెన్‌సన్ సమాలోచనలు

శ్రీ అడ్లాయ్ స్టీవెన్‌సన్ నేడు సమితి కార్యదర్శి ఉథాంట్‌తో సమాలోచనలు జరిపారు. ఈ సందర్భంలో శ్రీస్టీవెన్‌సన్, సమితి కార్యదర్శి ప్రకటనలో చేర్చదగు పెక్కుముఖ్యమైన అంశాలను సూచించారని తెలిసింది.

సమితిలోని బ్రిటన్ ప్రధాన ప్రతినిధి శ్రీ పాట్రిక్‌డీన్, బెల్జియమ్ ప్రతినిధి శ్రీవాన్డర్ లోవిధాన్‌కూడా శ్రీ థాంట్‌ను కలుసుకున్నారు.

బ్రిటిష్ ప్రభుత్వం ఆశాభావం

లండన్, జనవరి 1 : కటాంగా సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకొనడానికి తగు ఏర్పాట్లు చేసేనిమిత్తం అధ్యక్షుడు శ్రీ సోంబే ఎలిజబెత్‌విల్లీకి వెంటనే తిరిగి రాగలరన్న ఆశాభావం వ్యక్తంచేస్తూ బ్రిటిష్ ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది.

ఈసంగతి శ్రీ సోంబేకు తెలియజేయటం జరిగిందని బ్రిటిష్ విదేశాంగశాఖ ప్రకటించింది.

సమితి కార్యదర్శి ఉథాంట్ నిన్నచేసిన ప్రకటనకు అనుగుణంగా కాంగో ప్రధానమంత్రి అదౌలాకూడా తమకర్తవ్యం నిర్వహించటం అవసరమని బ్రిటిష్ ప్రభుత్వం భావిస్తున్నది.

టాంగాన్యికా నిరసన

టాంగన్యికా, జనవరి 1 : ప్రస్తుతం కటాంగాలో సమితి తీసుకుంటున్న చర్యలవల్ల బ్రిటన్ ప్రదర్శిస్తున్న వైఖరికి తమ ప్రభుత్వం నిరసనతెలియజేయగలదనిటాంగాన్యికా ఉపాధ్యక్షుడు శ్రీ రషీదీకవావా ఈవేళ ప్రకటించారు.

శ్రీ కవావా లియోపాల్డ్‌విల్లీలో జరిగిన అఖిలఆఫ్రికా స్వాతంత్ర్యోద్యమ కార్యకర్తల మహాసభకు హాజరై ఈ వేళ తిరిగివచ్చారు. కటాంగాలో పోరువిరమణ జరిగి, శ్రీ సోంబే-కాంగో కేంద్రప్రభుత్వాలమధ్య సమాలోచనలు వుపక్రమించాలంటూ బ్రిటిష్ ప్రభుత్వం చేసిన ప్రకటనచూచి, అఖిలఆఫ్రికాలోని కామన్వెల్త్ రాజ్యాలు సిగ్గుపడుతున్నాయని ఆయన తెలియజేశారు.

థాంట్ పథకానికి బెల్జియం మద్దతు

బ్రస్సెల్స్, జనవరి 1 : కాంగోలో సమాధ్య కుదర్చటానికి కాంగో రిపబ్లిక్ ప్రభుత్వానికీ, ఎలిజబెత్‌విల్లీ అధికారులకు సమితి కార్యదర్శి ఉథాంట్ సూచించిన చర్యలను తమ ప్రభుత్వం ఆమోదించినట్లు బెల్జియం విదేశాంగశాఖ నేడొక ప్రకటన చేసింది.

కాంగో పార్లమెంటు సమావేశం వాయిదా

లియొపాల్డ్‌విల్లీ, జనవరి 1: పార్లమెంటు సమావేశాన్ని మూడు మాసాలపాటు వాయిదా వేసినట్లు కాంగో ప్రధాన మంత్రి శ్రీ అదౌలా నేడు ప్రకటించారు.

రాజకీయ నేరస్థులకు అధ్యక్షుడు శ్రీ కసవూబూ ఆశ్రయం ఇస్తారనికూడా కాంగో రేడియో ప్రకటించింది.

జదోత్‌విల్లీపైకి సమితి సేనలు పోయే అవకాశం

లియొపాల్డ్‌విల్లీ, జనవరి 1: సమితి శ్రీ ముఖాన్ని పాటించి విమానాలను గనుక కటాంగా సమితిసేనలపరం చెయ్యకపోతే వాటిని నాశనం చేసేందుకు సమితి సిద్ధమైనాలు ఆమత్తమై వున్నాయి.

ఇప్పుడు సమితిసేనలు ఎలిజబెత్‌విల్లీకి వాయవ్యంగా 25 మైళ్లదూరంలో వున్న జదోత్‌విల్లీమీదకు పోగలవని పరిశీలకులు భావిస్తున్నారు.

ఆడ్వాన్సు పొందండి
300, 600 లేక 1200రూ॥, 50న.పై. రూ॥1 లేక 2 రూ॥ చొప్పున ప్రతిరోజూ, రెండు యేండ్లలో తిరిగి చెల్లించుపద్ధతిపై పొందండి. ఇంగ్లీషులోనే ఉత్తరాలు వ్రాయండి.
SUJATA (Pri) LTD., (40), Qutab Road, Delhi.

రోజాపుష్ప లేహ్యము
అతీసారం, గర్భవాతం, మలబద్ధకం, హారింతి దక్షిణగా విరోచనము శీఘ్రతకిని కలిగించును. 15 తుః డబ్బీ రు 1-4-0 పోస్టేజీ రు 1-1-0 మా కాటలాగు, కాంటరకు ఉచితం.
పి. కి. వీ. అందు కో, ఆయుర్వేద సమాజం, పెరిగేపి. నెల్లూరు జిల్లా.



కుర్చీలో కూర్చున్నపుడు వలసినచోట్ల వలసినంతగానే వంపు లుండటంవల్ల సుఖంగా వుండగలదు కనుక ఈ కుర్చీనే ఎవరైనా చూపిస్తారు... పైగా ఉక్కు గొట్టంతో చేసిన దీని ప్రేము చాలా దృఢమైనది... అన్ని లోహపు భాగాలకు స్టోనామెల్ వేసినందున ఏమాత్రం తుప్పు పట్టదు.

CROMELITE MANUFACTURING

వేలాది రేపటి రోజులకు సేవ చేయగలదు

శ్రేష్ఠమైన గుణాల ప్రోవు
- లోహపు భాగాలన్నింటికి తాన్వరపు పూతపూసి, స్టోనామెల్ వేసి, తుప్పు పట్టకుండా చేయబడినవి
- కూర్చొనే సీటు, ఆనుకునే వెనుకభాగం ఆకారాలు సౌకర్యానికి ఆరామాలు
- తడిగుడ్డతో తుడిస్తే చాలు, అతి శుభ్రంగా వుండగలవు
- మడత పెట్టడానికి ప్రత్యేకమైన ఏర్పాటు
- జారకుండాను, పెచ్చులు లేవకుండాను వుండడానికి పదునైన రబ్బరు శీంమందలు
- అనేక రంగులలో లభ్యము

తయారీదారులు :
క్రోమలైట్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
పి-35, ఇండియా ఎక్స్‌ఛేంజి ప్లేస్, కలకత్తా-1.

డిస్ట్రిబ్యూటర్లు: మె॥ మహమ్మద్ ఇబ్రహీం & కో, ప్రైవేట్ లిమిటెడ్, 7/8, మూంట్ రోడ్, మద్రాసు-2. * మె॥ జనరల్ రేడియోఅప్లయన్సెస్ లిమిటెడ్, 1-18, మూంట్ రోడ్, మద్రాసు. * మె॥ అడిసన్ & కో లిమిటెడ్, 158, మూంట్ రోడ్, మద్రాసు-2. * మె॥ బావా గ్లాస్ & కోరిరిన్ ప్రైవేట్ లిమిటెడ్, 52, దేవరాజముదలివీధి, మద్రాసు. * మె॥ స్పెన్సర్ & కో, లిమిటెడ్, 1/153, మూంట్ రోడ్, మద్రాసు-2. * మె॥ రోనియో లిమిటెడ్, 35, మూంట్ రోడ్, మద్రాసు.

భారతదేశంలోని చైనీయుల నిర్బంధం

అంతర్జాతీయ న్యాయసూత్రాలకు అనుగుణమేనని పెకింగ్‌కు ఢిల్లీ జవాబు

న్యూఢిల్లీ, జనవరి 1 : గత అక్టోబరు 20 న చైనా ఈ దేశంపై పెద్ద పెట్టున ప్రారంభించిన దండయాత్ర మూలంగానే, దేశ భద్రతా దృష్ట్యా, సరిహద్దు ప్రాంతాలలో నివసించే చైనీయులను నిర్బంధంలో వుంచవలసి వచ్చిందనీ, ఇందులో ఈ దేశం అంతర్జాతీయ న్యాయ సూత్రాలను ఉల్లంఘించినదేమీ లేదనీ భారత ప్రభుత్వం నేడు చైనా ప్రభుత్వానికి తెలియజేసింది.

మన దేశంలోని చైనీయులను నానా హింసలూ పెడుతున్నట్లు అరోపిస్తూ, ఇదంతా ఒక పథకం ప్రకారం జరుగుతున్నదని అభాండంవేస్తూ చైనా డిశంబరు 18న భారత ప్రభుత్వానికి ఒకపత్రం పంపింది. దానికి జవాబుగా భారత ప్రభుత్వం నేడు పంపిన పత్రంలో ఇంకా ఈ దిగువ విషయాలున్నాయి. మేము తీసుకొన్న చర్య మా సార్వభౌమాధికారానికి అనుగుణమే. నిర్బంధంలో వుంచిన వారికి మేము 1949 జినీవా కట్టుబాటునుసరించి చేయవలసిన సదుపాయాలన్నీ చేశాము. ఈ దేశంలోని అంతర్జాతీయ రెడ్‌క్రాస్ ప్రతినిధి వీరువున్న శిబిరానికి వెళ్ళి చూసి ఏర్పాట్లు చక్కగా వున్నవని తృప్తి చెందారు.

ఇక్కడి చైనీయులెవరైనా స్వదేశం వెళ్ళిపోవలస్తే అందుకు సకల సదుపాయాలూ చేయటానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది. చైనా పీపుల్స్ రిపబ్లిక్ పాస్‌పోర్టులు కలిగి వుండి, ఎటువంటి సివిల్, క్రిమినల్ కేసు లేకూ గురికాని వారికి ముందు ఈ సదుపాయాలు చేస్తారు. వారు ఎక్కడి తమ ఆస్తిపాస్తులను అమ్మివేసినందువల్ల వచ్చే సొమ్ము కొన్నివెంట తీసుకుపోవచ్చు. ఇదేవిధమైన సదుపాయం చైనానుంచి స్వదేశంవచ్చిచేసే భారతీయులకు కలిగిస్తారని ఆశిస్తాము.

నిర్బంధింపబడని చైనీయులు ఉద్యోగాలు పోయినవనీ, వ్యాపారాలు నిర్బంధపోయినవనీ అన్నట్లు జరుపుచేయబడినవనీ ఆరోపించారు. ఇది చాలా అతిశయోక్తిలో కూడిన విషయం. ఏమైనా వారికి ఎటువంటి కష్టం కలిగినా, అది చైనాప్రభుత్వ నిర్బంధాల దురాగతాలవల్ల కలిగినదే.

భారతదేశానికి చైనాప్రజలతో ఎటువంటి పేచీలేదు. చైనా ప్రభుత్వ దురాగత, సామ్రాజ్యవాద కార్యకలాపాలనే అది వ్యతిరేకిస్తున్నది. భారత ప్రధానమంత్రి ఇటీవల అన్నట్లు చైనా ప్రజలమీద మా కేసు కోపం లేదు. చైనాప్రభుత్వం కొన్ని దుర్నయాలు చేసింది. మా దేశాన్ని ముట్టడించింది. దుష్కృత్యాను ఎదుర్కోవలసినదే. కాని కొన్ని మాటలిచ్చి దాంతాలను ఏర్పరించటం తప్పు. చైనాప్రజలతో సుదీర్ఘ స్నేహాభరిత సంబంధాలు వుండే లోజకోటం నేడు ఎదురు చూస్తున్నాం.

భారతప్రభుత్వం, ప్రజలు సహించే ఈ వైఖరియూలంగానే, ఈ దేశంలోని అన్యదేశస్థ చైనీయులసంఘం తరపున కూడా ఈ సందర్భంలో భారతీయులతోపాటేనని అనుదిగ్గంగా ప్రకటించింది. తమంతట తామ ఈ విషయాన్ని ప్రధానికి తెలియజేసింది.

కాబట్టి, మే మేదో ముందుగా, కట్టుదిట్టంగా ఒక పథకం పేరుకొని ఇక్కడి చైనీయుల్ని హింసించటమనేది లేనే లేదు. అసందర్భం. ఆటువంటి పథకాలు వేయటం, కావాలని దుర్నయాలు చేయటం అదంతా చైనా ప్రభుత్వపక్షాన్నే జరిగింది.

మెక్‌మహాన్ శ్రేణి ఆవలకు చైనీయులను తరిమిన వీరులు

ఆడితెగ యువకుల అద్భుత సాహసం : మూడుసార్లు వంతెనను ధ్వంసంచేసిన వైనం

ట్యూటింగ్ (నీఫో సియాంగ్ పరిహద్దుడివిజన్), జనవరి 1 :

మెక్‌మాహాన్ శ్రేణిహద్దునవున్న ట్యూటింగ్ సబ్‌డివిజన్ యువకుల అమోఘమైన కర్తవ్యతానిరతి, దృఢనిశ్చయం ఈ ప్రాంతంలో చైనాసేనలధాటిని అరికట్టి, అంతర్జాతీయ సరిహద్దు అవలివైపుకు మరలిపోయేటట్లు చేసిన ఉదంతం ఇప్పుడు తెలియవచ్చింది.

అడితెగకు చెందిన ఈ యువకుల పరాక్రమగాథను నిన్న ట్యూటింగ్ దర్శించిన ఒక పత్రికా విలేఖరుల బృందానికి వివరించటం జరిగింది.

నవంబర్‌లో జరిగిన దాడిలో చైనా సేనలు అస్సాం రైఫిల్ దళాల స్థావరం ఒకదానిలోగాని ట్యూటింగ్ సబ్ డివిజన్‌కు చెందిన గెర్లింగ్‌లాండోలా, పోకాలా, తుంగాలా గ్రామాలను ఆక్రమించుకున్నాయి. ఈ గ్రామాలన్నీ మెక్‌మహాన్ శ్రేణికి అనుకొని ఉన్నాయి. తరువాత శత్రుసేనలు, ట్యూటింగ్‌కు 13 మైళ్ల దూరంలో మాత్రం ఉన్న కె. సంగ్‌లా గ్రామాన్ని చేరుకోవటంతోనే బలిష్ఠమైన ఈ అడి యువకులు చైనీయులు ముందుకు రాకుండా మధ్యలోఉన్న వంతెనను నేల్చివేశారు. చైనావారు ఆ వంతెనను నుంపుతు చేశారుగాని వారు దానిని మళ్లీ ధ్వంసం చేశారు.

ఈ ఎదంగా చైనీయులు ఆ వంతెనను మూడుసార్లు మరమ్మతు చేయగా ఈ యువకులు మూడుసార్లు దానిని పాడు చేశారు, ఇక పిరో నెగ్గలేనుకొని చైనీయులు ఆఖరుకు కెహాంగ్‌లానుంచి మెక్‌మహాన్ శ్రేణి దాటి ఆవలకు వెళ్లిపోయారు.

సరిహద్దు గ్రామాల్లో శత్రుసేనలు యింకా యిప్పటికి కనుపించ వచ్చునని వారున్నా తమకు లక్ష్యం లేదనీ యీయువకులు చెప్పారు.

ఈ ప్రాంతంమీద చైనా దురాక్రమణ జరిగినప్పుడు లాన్‌డిపిజన్‌లో ఉన్న 25 గ్రామాల్లోను అయిదింటిని మాత్రమే ఖాళీ చేయించటం జరిగింది.

అక్కడి ఖంసా అడితెగల ప్రజలు మంచిగుండె నిబ్బరంతో ఉన్నట్లు కనిపించారు.

అక్కడి తెగలవారికి కానుకలుగా కొన్ని బహుమతులు గూడా యీ విలేఖరులు తమ విమానంలో తీసుకొని వెళ్లారు.

ఉబ్బసమునకు సాటిలేని మందులు కనిపెట్టి అసమాన ఖ్యాతి గడించిన పుణ్యదంపతులు

శ్రీ చన్నా వీరాజు (SE.)
కల్పతరు ఫార్మసీ వ్యవస్థాపకులు

శ్రీమతి చన్నా శేషారత్నం
శ్రీ చన్నా వీరాజుగారి సతీమణి

ఉబ్బసము ఎన్నాళ్ళనుండి వున్నను, ఏ స్థితిలో నున్నను, ఎన్నో ఇంజక్షనులు, మందులు వాడి విరాశ చెందిన ఎందరో, ఇంజక్షనులు అవసరము లేకుండా మా మందులు వాడి అమిత ఆనంద సుఖములను పొందుచున్నారు. దేశము నలుమూలల నుండి ప్రతి నిత్యము ప్రశంసా పత్రములు కురియుటయే ఇందులకు ప్రబల నిదర్శనము.

ఉబ్బసము, మధుమేహము స్పెషలిస్టు: కల్పతరు ఫార్మసీ (Regd.),
గోదావరి స్టేషను దగ్గర, రాజమండ్రి-1. (ఏపి.) SWASTIK



గంటల పంచాంగం

శ్రీ శుభకృత్తు సం॥ పౌష శు॥ అష్టమి 1963 సం॥ జనవరి 3 గురువారం గు॥ అష్టమి సా. 5-27; చేతి రా॥ 1-49; వర్జ్యం ప. 2-32 ల 4-2 కు.

శు॥ నవమి జనవరి 4 శుక్రవారం శు॥ నవమి సా. 3-17; ఆశ్విని రా॥ 12-18; వర్జ్యం రా. 8-33 ల 10-3 కు.



ఆంధ్రపత్రిక

ఓరుచేయివి యొనరించిన
పరవర యుత్పిదుము తిని మనంబునకు దా
నొరులకు నవి సేయుటకి
పరాయణము పరమదర్మునిధనుల కెల్లన్.
(మధురాలము)

శ్రీ శుభకృత్తు సం॥ పౌష శు॥ అష్టమి
గురువారం

చైనా హంగామా

భారతదేశంలో చైనీయులను అరెస్టుచేసినందుకు పెకింగ్ ప్రభుత్వం కొంత కాలంగా గగ్గోలు పెడుతోంది. నిర్బంధ శిబిరంలో పెట్టిన చైనీయులను చిత్రహింసలకు గురిచేస్తున్నారంటూ డిసెంబర్ 18 వ తేదీన ఢిల్లీకి ఒక అధిక్షేపణపత్రం కూడా పంపింది. భారతదేశాన్ని అప్రతిష్ఠపాలు చేయాలని, భారత ప్రభుత్వాన్ని రాక్షస ప్రభుత్వంగా చిత్రించాలని వేసిన దుష్టప్రచారం ఎత్తుగడలలో ఒక లేగాని మరేమీ కాదని, పెకింగ్ అధిక్షేపణకు ఢిల్లీ పంపిన సమాధానాన్ని చూచిన ఎవరికైనా బోధపడుతుంది.

అసలు రెండు దేశాలమధ్య యుద్ధపరిస్థితి ఏర్పడినప్పుడు, ఒక దేశం, మరో దేశంతాలూకు పౌరులను నిర్బంధంలోకి తీసుకోవడం సంప్రదాయంగా ఉంది. శత్రువుకు కూపీ అందించేవారిని ఆత్మరక్షణకోసం నిర్బంధంలో పెట్టడంలో తప్పేమీలేదు. చైనా ఆకస్మికంగా పెద్దఎత్తున దండయాత్ర చేయడంవల్ల, స్వీయ భద్రతకోసం, చైనా వారిని భారతప్రభుత్వం నిర్బంధంలోనికి తీసుకోవలసి వచ్చింది. అట్లైనా దేశం మొత్తంమీద 15000 మంది చైనీయులు ఉండగా, కేవలం యుద్ధప్రమాదానికి దరిదాపులలో ఉన్న సరిహద్దు ప్రాంతాలలో నే(గూఢచారి చర్యలు నెరపుతున్నారనే అనుమానం ధృవపడినతర్వాత) సుమారు 2000-2500 మంది చైనీయులను అరెస్టు చేయడం జరిగింది. వీరందరినీ మధ్యప్రదేశ్‌లోని దిమోహ నిర్బంధ శిబిరంలో పెట్టి, ఏలాంటి ఇబ్బందులు లేకుండా 1948 జెనీవా ఒప్పందాలప్రకారం ఇవ్వదగిన సౌకర్యాలన్నీ ప్రభుత్వంఇస్తోంది. ఈ శిబిరాన్ని సందర్శించిన అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ ప్రతినిధికూడా నిర్బంధితులకు చేసిన ఏర్పాట్లపట్ల సంతృప్తి వెల్లడించారు.

ఏ పాపమూ ఎరుగని చైనీయులను చిత్రహింసలపాలు చేయవలసిన అవసరం మనకు లేదు. అవసరం ఉన్నా ప్రజాస్వామ్యప్రభుత్వము అందుకు ఒడిగట్టలేదు. అసలు సామ్రాజ్యవాదిగా చైనా ప్రభుత్వం సాగిస్తున్న దురాక్రమణ చర్యపట్లనే మనకు ఏవగింపుకాని చైనా ప్రజలపట్ల ఏవిధమైన శత్రుభావం లేదు. వారి నాగరికతను, సంస్కృతిని కొన్నిమేరలవరకు గౌరవిస్తూనే ఉన్నాం. ఈ సంగతినే మొన్న విశ్వభారతి స్నాతకోత్సవంలో ప్రధానమంత్రి చెప్పారు. ప్రధానమంత్రి వాక్యాలను భారతప్రభుత్వం పెకింగ్‌కు పంపిన సమాధానంలోకూడా ఉటంకించింది. ఇప్పుడీ కొద్దిమందినైనా నిర్బంధించవలసి వచ్చిందంటే వారిపై పగవల్ల కాదని, కేవలం భద్రత కోసమేనని, సర్వప్రపంచము గ్రహించగలదు. ఏ నాటికైనా మళ్లీ చైనా ప్రజలతో స్నేహ సంబంధాలను పునరుద్ధరించుకోగలమని ఎదురుచూస్తున్నామని ప్రధానమంత్రి స్పష్టంచేశారు. భారతప్రజల ఈ ఆకాంక్షను గుర్తెరిగి, అది అనతికాలంలో నెరవేరేందుకు తోడ్పడడం చైనా ప్రభుత్వం వంతు. అంతేగాని మంచితనాన్ని బౌర్బల్యంగా ఎంచి అతిశయోక్తులతో, అభాండాలతో దౌష్ట్యమార్గాన లొంగతీయాలని చూస్తే అది సాధ్యమయ్యేపనిగాదు.

ఇంతకూ తమప్రజలు మన దేశంలో నరకయాతన అనుభవిస్తున్నారని నిజంగా చైనా విశ్వసిస్తున్నట్లయితే, వారందరినీ స్వదేశానికి తీసుకొని వెళ్ళడానికి ఎలాంటి అభ్యంతరమూ లేదని భారతప్రభుత్వం తన సమాధానంలో విదితంచేసింది; సివిల్ క్రిమినల్ నేరాలకు విచారింపబడుతున్నవారు మినహా, పెకింగునుంచి ప్రయాణానుమతి పత్రాలు పొందిన తతిమ్మా అందరిని పంపివేయగలమని హామీ ఇచ్చింది. పైగా ఇక్కడ ఉన్న తమ ఆస్తిపాస్తులను అమ్మి చైనీయులు ఆడబ్బు పట్టుకుని వెళ్ళవచ్చనికూడా చెప్పింది. ఇంతకన్నా ఉదారమైన వీళ్లు ఏ ప్రభుత్వమైనా కల్పించగలదా? చైనాలోని భారతీయ పౌరులకు, మన ప్రభుత్వం ఆశిస్తున్నట్లు ఇదేమాదిరి సౌకర్యాలను కల్పించడానికి చైనా ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదా? భారతదేశంలోని చైనా పౌరుల సందర్శనీ స్వదేశానికి తీసుకుని వెళ్లడానికి నౌకలు పంపుతామంటూ ఆమధ్య చైనా వార్తాసంస్థ ప్రకటించింది. కాని నౌకల జాడేగాదు, మళ్లీ ఆ ఊసుకూడా ఎత్తలేదు. చైనాలో ఉన్న ప్రజలకే తిండి సరిగా లేదన్న సంగతి అందరికీ తెలుసు. భారత యుద్ధఖైదీలకు పెట్టిన తిండి రక్షణంవల్లకూడా ఆ సంగతి బయటపడింది. యుద్ధఖైదీలనే పోషించలేక విడిచిపెట్టిన పరిస్థితిలో, భారతదేశంనుండి కొన్ని వేలమంది చైనీయులను రప్పించి నిర్బంధ శిబిరంలో పెట్టి, ఏలాంటి ఇబ్బందులు లేకుండా 1948 జెనీవా ఒప్పందాలప్రకారం ఇవ్వదగిన సౌకర్యాలన్నీ ప్రభుత్వంఇస్తోంది. ఈ శిబిరాన్ని సందర్శించిన అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ ప్రతినిధికూడా నిర్బంధితులకు చేసిన ఏర్పాట్లపట్ల సంతృప్తి వెల్లడించారు.

ఏ పాపమూ ఎరుగని చైనీయులను చిత్రహింసలపాలు చేయవలసిన అవసరం మనకు లేదు. అవసరం ఉన్నా ప్రజాస్వామ్యప్రభుత్వము అందుకు ఒడిగట్టలేదు. అసలు సామ్రాజ్యవాదిగా చైనా ప్రభుత్వం సాగిస్తున్న దురాక్రమణ చర్యపట్లనే మనకు ఏవగింపుకాని చైనా ప్రజలపట్ల ఏవిధమైన శత్రుభావం లేదు. వారి నాగరికతను, సంస్కృతిని కొన్నిమేరలవరకు, సంప్రదాయాలను గౌరవిస్తూనే ఉన్నాం. ఈ సంగతినే మొన్న విశ్వభారతి స్నాతకోత్సవంలో ప్రధానమంత్రి చెప్పారు. ప్రధానమంత్రి వాక్యాలను భారతప్రభుత్వం పెకింగ్‌కు పంపిన సమాధానంలోకూడా ఉటంకించింది. ఇప్పుడీ కొద్దిమందినైనా నిర్బంధించవలసి వచ్చిందంటే వారిపై పగవల్ల కాదని, కేవలం భద్రత కోసమేనని, సర్వప్రపంచము గ్రహించగలదు. ఏ నాటికైనా మళ్లీ చైనా ప్రజలతో స్నేహ సంబంధాలను పునరుద్ధరించుకోగలమని ఎదురుచూస్తున్నామని ప్రధానమంత్రి స్పష్టంచేశారు. భారతప్రజల ఈ ఆకాంక్షను గుర్తెరిగి, అది అనతికాలంలో నెరవేరేందుకు తోడ్పడడం చైనా ప్రభుత్వం వంతు. అంతేగాని మంచితనాన్ని బౌర్బల్యంగా ఎంచి అతిశయోక్తులతో, అభాండాలతో దౌష్ట్యమార్గాన లొంగతీయాలని చూస్తే అది సాధ్యమయ్యేపనిగాదు.

ఆంధ్రనుండి ధాన్య సేకరణ

కేంద్రమంత్రికి తూర్పు గోదావరిరైతుల విజ్ఞప్తి

హైదరాబాదు, జనవరి 1: ఆంధ్రప్రదేశ్‌లో బియ్యంసేకరణకు సంబంధించినవిషయాలను చర్చించడానికిగాను వ్యవసాయమంత్రి శ్రీ ఎ. బలరామరెడ్డి సోమవారము న్యూఢిల్లీ వెడుతారు.

శ్రీ బలరామరెడ్డి ఏనాటి కేంద్ర ఆహార వ్యవసాయమంత్రితో సేకరణగూర్చి చర్చించారు. కార్యక్రమాల నత్తడివలన ఇక్కడ తుది నిర్ణయానికి రావడానికి వీలుకాక శ్రీ పాటిల్, శ్రీ బలరామరెడ్డిని ఢిల్లీకి అహ్వానించారు.

ఇది ఇల్లాన్నుండగా తూర్పు గోదావరి రైతులు ఆంధ్రప్రదేశ్‌నుండి బియ్యాన్ని నిర్ణీతధరలకు మిల్లర్లద్వారా కొనాలని కేంద్రము చేసిన నిర్ణయానికి అసమ్మతి తెలుపుతూ శ్రీ పాటిల్‌కు ఒక విజ్ఞప్తిని సమర్పించారు.

సేకరణధరల నిర్ణయం వాస్తవ పరిస్థితులకు అనుగుణముగా లేదనికూడా ఆ విజ్ఞప్తిలో తెలియచేశారు. ధరలు నిర్ణయించు నప్పుడు వ్యవసాయదారులను సంప్రదించ లేదనికూడా చెప్పారు.

108 మంది భారత యుద్ధ ఖైదీలవిడుదల

సవచైనా వార్తాసంస్థ ప్రకటన

హాంకాంగ్, జనవరి 1: చైనా "సరిహద్దు గస్తీదళాలు" 108 మంది భారతయుద్ధ ఖైదీలను నిన్న విడుదల చేసినట్లు సవచైనా వార్తా సంస్థ ప్రకటించింది. ఈ ఖైదీలలో మస్తీగా ఉన్నవారు గాయపడ్డవారు ఉన్నారు.

ఈ 108 మందిలో 105 గురు నవంబరు 21 కి ముందు మిగతా ముగ్గురూ అటు తరువాత పట్టుబడ్డట్లు యీ వార్తా సంస్థ తెలిపింది.

ఈ ఖైదీలను జాంగ్‌సర్ద భారత రెడ్‌క్రాస్ ప్రతినిధులకు అప్పగించటం జరిగింది.

ఆచూకీ తెలని భారత సైనికులు

1700 మంది: విదేశాంగ శాఖ అధికారి వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 1: ఇటీవలి సరిహద్దు పోరాటంలో యింకా 1700 మంది భారత సైనికులపట్ల తెలియకుండావున్నట్లు ఇక్కడికి అందిన తాజావివరాలనుబట్టి తెలుస్తున్నది.

224 మంది పోరాటంలో మరణించినట్లు తెలిసింది. వీరిలో 18 మంది అధికారులు. 15 మంది జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్లున్నారు:

యుద్ధంలో 468 మంది ఈయుద్ధంలో మరణించారు.

ఇవి ఉజ్జాయింపు అంకెలనీ, వీటిని మళ్లీ మళ్లీ తనిఖీచేయటం జరుగుతున్నదనీ విదేశాంగ వ్యవహారాలశాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

మొదట్లో 5600 మంది గల్లంతుఅయినట్లు ప్రకటించారుగాని, చైనీయులు దరిమిలా 3908 మంది భారత సైనికులను 13 శవాలను అప్పగించారు.

తవాంగ్‌నుంచి చైనీయుల ఉపసంహరణ వార్తలు యింకా ధృవపడలేదనీ లండన్‌లో ఏ ఉపసంహరణను మనము ధృవపరచలేకుండా వున్నామనీ ఆయన చెప్పారు.

భారతదేశంలోని విదేశాన్యాసంఘం అమోదించిన తీర్మానాలను పెకింగ్‌లోని భారత రాయబారి కార్యాలయం ప్రకటించనందుకు చైనీయులు నిరసన తెలిపివున్నారనీ, ఆ నిరసన పత్రాన్ని భారతప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ గూడా విదేశాంగ ప్రతినిధి తెలియజేశారు.

న్యూఢిల్లీలో మరో చైనీయుని అరెస్టు

న్యూఢిల్లీ, జనవరి 1: హవాంగ్‌కుయ్‌టింగ్ అనే ఒక చైనీయుణ్ణి, భారత వ్యతిరేక కార్యకలాపాలు జరుపుతున్నాడనే ఆరోపణపై విదేశీయుల రిజిస్ట్రేషన్ కార్యాలయంవారు నిన్న అరెస్టుచేశారు.

హువాంగ్, న్యూఢిల్లీలోని ఒక పెద్ద రెస్టారెంటులో గత 11 సంవత్సరాలుగా పని చేస్తున్నాడు.

అసాధారణ పరిస్థితి ప్రకటించిన తరువాత యింతవరకు 11 మంది చైనీయులు అరెస్టు చేయబడ్డారు.

దేశీయాంగ మంత్రి ఢిల్లీకి ఆగమనం

న్యూఢిల్లీ, జనవరి 1: దక్షిణదేశంలో నాలుగురోజులపాటు పర్యటించి దేశీయాంగ మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నేటి సాయంత్రం ఇక్కడకు తిరిగి వచ్చారు.

బియ్యం సేకరణకు జిల్లాలవారీ కోటాలు

మిల్లర్ల సభలో రాష్ట్రాహారమంత్రి ప్రకటన: వాగన్ సప్లయి పై హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 1

ఇక్కడ డిసెంబరు 31 న జరిగిన రైస్ మిల్లర్ల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రాహారమంత్రి శ్రీ బలరామ రెడ్డి బియ్యం సేకరణ వ్యవహారంలో ఏ జిల్లా కోటా ఎంతో వివరించారు.

ఆయన ఈ సభలో ప్రకటించిన కోటా, ప్రకారం కృష్ణాజిల్లాలో 60 వేల టన్నుల, గుంటూరు జిల్లాలో 40 వేల టన్నులు పశ్చిమ గోదావరిలో 70 వేల టన్నులు, తూర్పు గోదావరిలో 40 వేల టన్నులు, నెల్లూరు జిల్లాలో 20 వేల టన్నులు, నిజామాబాద్ జిల్లాలో 15 వేల టన్నులు, నల్గొండ జిల్లాలో 10 వేల టన్నులు బియ్యాన్ని మిల్లుల నారిద్వారా ప్రభుత్వం వారు సేకరిస్తారు.

ఈ సందర్భంలో తూర్పు గోదావరిజిల్లా మిల్లు యజమానుల ప్రతినిధులు తాము ప్రభుత్వం చెప్పిన ధరకు 40 వేల టన్నుల ముతక బియ్యాన్ని సేకరించగలమని ప్రకటించారు. తక్కిన జిల్లాలవారుగూడా ఎంత ఎంత సేకరించగల్గింది ప్రకటించగలరనే తాము అనుకుంటున్నామని మంత్రి అన్నారు. "ఇతర జిల్లాలవారు సంకోచం చూపిస్తున్నారు, వారుగూడా వారికి నిర్ణయించబడిన కోటాలను సాధించగలరనే భావిస్తున్నాను" అన్నారు.

ఈ సందర్భంలో మిల్లులవారు సరుకు రవాణాకు వాగన్ల సరఫరా విషయమై ఏర్పడుతున్న సమస్యలనుగూర్చి విన్నవించుకున్నారు. ప్రస్తుతం అమలులోవున్న పద్ధతి ప్రకారం 100 రూపాయలు ధరావతు కట్టిన ఎవ్వరికైనా వాగన్‌ను రిజర్వు చేస్తున్నారని, ఇందులో బ్లాక్ మార్కెట్టు జరిగే అవకాశాలు అధికంగా వున్నాయని, అందువల్ల బియ్యాన్ని ఎగుమతిచేసే వారికేగాని, ఎవరికి వడితే వారికి వాగన్‌లుఇచ్చే పద్ధతిని మార్పించాలని చెప్పుకున్నారు.

మంత్రి శ్రీ బలరామరెడ్డి తాము ఈ విషయాన్ని కేంద్ర ఆహారమంత్రితో చర్చిస్తామని హామీ ఇచ్చారు.

ఆహారకొరతలేదని పాటిల్ హామీ

హైదరాబాద్, జన 1: ప్రస్తుత పరిస్థితిలో యుద్ధకృషి తరువాత ప్రధానమైనది వ్యవసాయం అని కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ పాటిల్ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ వాణిజ్యమండలి సమావేశంలో మాట్లాడుతూ ప్రణాళికకు అతీతముగా వ్యవసాయోత్పత్తిని పెంపొందించుటకు అవసరమైన చర్యలు తీసుకోవాలి ప్రభుత్వము నిశ్చయించినట్లు శ్రీ పాటిల్ వెల్లడించారు.

అయన ఇల్లా చెప్పారు. "ఇంతవరకు నా జీవితములో రెండు మూడు యుద్ధాలను చూచాను ప్రథమ, ద్వితీయ ప్రపంచ సంగ్రామాలలో ఆహార సేకరణ పెద్ద సమస్య అయింది. యుద్ధకాలంలో ప్రజలు వంచదారవాడకమును తగ్గించుకోవలసి వచ్చింది.

అత్యవసర పరిస్థితి ఏర్పడినా ఈనాడు భారతదేశములో ఆహారపదార్థాల లోటులేదు. వ్యవసాయ పరిస్థితులు బాగావున్నాయి. ఆహారం విషయంలో ఇబ్బందులు ఏమీ కనబడుటలేదు. అయితే సాధ్యమైనంత మేరకు ఉత్పత్తిని పెంచుటకు కృషిచేయడముతో సరిపోదు. నాణ్యమైన ఆహారమును పండించాలి. ఆహారము పుష్టినిచ్చేదిగా వుండాలి. భారత జనాభాలో సగముకంటె తక్కువ జనాభాగల అమెరికా 32 మిలియన్ టన్నుల గోధుమలు, బియ్యం పండించి సగములను మిగతా సగమును ఎగుమతిచేస్తోంది. భారతదేశము 65 మిలియనుల ఆహారమును పుత్పత్తిచేసి (34 మిలియన్ టన్నుల బియ్యం 11 మిలియన్ టన్నుల గోధుమలు 20 మిలియన్ టన్నుల ముతక ధాన్యాలను పండిస్తోంది) సరుకునంతా వినియోగించుకుంటున్నది. అంటే సగటున అమెరికన్ కంటే భారతీయుడు ఎక్కువ తింటున్నాడన్న మాట. అయితే అమెరికాలో మంచి రకము బియ్యం, గోధుమలు, ఇతర పుష్టికరమైన ఆహారపదార్థాలను వాడకుంటారు. ఆహారవిలువకు అక్కడ ప్రాధాన్యము ఎక్కువ.

రెండుమూడేళ్లలో మనకర్థశాలలో ఆహార శాస్త్రములో డిగ్రీ తరగతులు ఏర్పడగలవని ఆశిస్తున్నాను."

బియ్యంతగ్గించి మద్య నిషేధం తొలగించండి

కేరళకోరినట్లు పాటిల్ వెల్లడి

హైదరాబాద్, జనవరి 1: బియ్యం కోటాను 2 లక్షల టన్నులు తగ్గించి దాని బదులుగా మద్యనిషేధమును రద్దుచేసి కల్లు ఫ్రించాలని అహారంలో కొరత రాష్ట్రమునుండి ఒక అభ్యర్థన అందినట్లు కేంద్ర మంత్రి శ్రీ పాటిల్ చెప్పారు.

మద్యనిషేధముతో తనకు ప్రమక్తిలేదని నారికెప్పినట్లు అయితే వారి వాదములో పసవున్నట్లు శ్రీ పాటిల్ తెలియజేశారు. కల్లు, కర్ర పెండలము, చేపలు వారికి ఆహారమని అది చాలా పుష్టికరమైనదని తెలియవచ్చిందని ఆయన అన్నారు.

ఉథాంట్‌కు షోంబే సవాలు

గెరిల్లా యుద్ధం చేస్తామని బెదరింపు

బ్రాజావిల్లి, జనవరి 1: కమీనాలో చెప్పకోదగ్గ సంపర్కములేమీ సంభవించలేదంటూ సమితి కార్యదర్శి ఉథాంట్ చేసిన ప్రకటనను కటంగానాయకుడు శ్రీ షోంబే నేడు సవాలు చేశారు.

శ్రీ షోంబే ఇక్కడకుంచి చేసిన ఒక ప్రకటనలో "కమీనాలో చాలా పెద్దపెట్టున సంఘర్షణలు జరిగాయి. పెక్కుమంది ప్రజలను వధించబడ్డారు.' అని ఆరోపించారు.

"ప్రజలు వధింపబడకుండా ఉండేందుకే ముందుగా వేసుకున్న పథకాలప్రకారం" కటాంగా సైనికదళాలు వెనక్కు తగ్గాయని ఈ ప్రకటన తెల్పుతోంది.

ఎలిజబెత్‌విల్లీ—జాదత్ విల్లీల మధ్యగల టుంబ్పే ప్రాంతంలో నిన్న, ఈ వేళకూడా సమితి సైనికదళాలు పెద్దపెటున దాడి జరిపాయని, కటాంగా సైనికదళాలు శత్రువుకు వివరేతనిచ్చి కలిగించాయనీ శ్రీ షోంబే అన్నారు.

కటాంగాలో విజయం సాధించినట్లు సమితి ప్రచారం జరుపుతోందని పేర్కొంటూ, కటాంగాప్రజలు గెరిల్లా యుద్ధం చేయగలరని ఆయన బెదరించారు.

సమితితో రాజీకి షోంబే షరతులు

గనుల రాబడి విభజన: స్వేచ్ఛగా జరిగే వీలు

జడత్ విల్లీపైకి సమితి సేనల విజృంభణ

ఎలిజబెత్‌విల్లీ, జనవరి 1 కటంగా అధ్యక్షుడు షోంబే ఇక్కటకు ఒకషరతుపై లొంగిరావడానికి అంగీకరించినట్లు కటంగా అధికార వర్గాలవారు తెలియజేశారు. షోంబే నిన్ననే జాదత్ విల్లీకి వచ్చి మంత్రిమండలి సమావేశంలో పాల్గొన్నారు.

లిప్పురా ప్రాంతంలో బ్రిటిష్, అమెరికన్, బెల్జియం, కాస్పర్లు తమను కలుసుకుని రాజధానికి తీసుకువెళ్లి స్వేచ్ఛగా తిరగివిన్నవాని, అప్పుడు కటాంగా—కేంద్ర కాంగో సంప్రతింపులకు వీలుంటుందని షోంబే తమ షరతును విశదంచేసినట్లు అధికారులు చెప్పారు.

ఇది ఇరావుండగా సమితి సైన్యాలు జాదత్ ఎల్లీకి 30 కి. మీ. దూరం వరకు చేరుకున్నాయని వార్త అందింది. దారిలో కటంగా సైన్యంతో ఘర్షణ జరిగింది. నలుగురు సమితి సైనికులు మరణించారు. 11 మంది గాయపడ్డారు, కటంగా సైనికులు ఉపయోగించుకుంటున్నపుడు చాలా ముఖ్యమయిన కేంద్రాలు, కార్యస్థానాలు ప్రేల్చివేశారని, కటంగాకు తతిమా కాంగోతో రైలుమార్గ సంబంధాలు విచ్ఛిన్నమైనవనీ తెలిసింది. కమీనా విల్లీలో స్పీడిష్ బలాలు హింసాకాండ ప్రారంభించినవన్న రేడియో కటంగా ఆరోపణను సమితి ప్రతినిధి ఖండించారు.

కటంగాలోని సమితిసైన్యాల స్థానే కాంగో సైన్యాలను పుంచ నివ్వాల్సిందిగా కాంగో సెనేట్ అధ్యక్షుడు ఇసాక్ కలోంజి సమితిసంకోలనట్లు ప్రభుత్వ అనుకూలప్రతిక స్ట్రాగెస్ వ్రాసింది.

పార్టమెంటును యూదుసేలు వాయిదావేయట్లు ప్రధాని అదౌలా ప్రకటించారు.

జాదత్‌ఎల్లీకి 20 మైళ్లల్లోకి వచ్చివేసిన సమితి పటాలం చాలా శక్తివంతమైనది. ఇందులో 150 శకటాలున్నాయి. కటంగా ముఠాలు నాశనం చేసిన ఒక వంతెనను భారతి ఇంజనీర్లు మరమ్మతు చేయగా తిరిగి సమితి శకటాలు దాటిముందుగా నడిచాయి. జాదత్‌ఎల్లీకి చేరుకుంటున్న దళంలో భారతీయులే అధికం. మిగిలినవారు ఐరిష్ సైనికులు. జాదత్‌ఎల్లీని పట్టుకుంటే దక్షిణ కటంగాలో రాకపోకలన్నీ సమితిబలాల ఆధీనమవుతాయి. అప్పుడిక గనుల కేంద్రమైన కొల్విజీ వైపుగా పురోగమించవచ్చు.

కటంగాలో సమితి సేనాని జనరల్ ప్రేంచంద్ నేడు మాట్లాడుతూ ఎలిజబెత్ విల్లీకి 17 మైళ్ళలోవున్న రెండు గ్రామాలవద్ద చెదురుగా కటంగా సైనికులతో జరిగిన పోరాటంలో భారతసైన్యం చాలా ధైర్యం ప్రదర్శించిందని, శతఘ్నికాల్పులను లెఖ్ఖచేయకుండా ముందుకువెళ్ళి శత్రుస్థావరాలపై అగ్నివర్షం కురిపించివచ్చారని తెలిపారు.

చెదురుగా కిరాయి సైనికులు కాసవచ్చారని (బ్రిగేడియర్ రెజవాల్డ్ పరోవ్లా నేడు ధృవపరచారు. జాదత్‌విల్లీకి వెళ్ళేదారిలో గ్రామాలను జనం ఖాళీచేస్తున్న సూచనలు కనుపించాయి.

పౌరదుస్తులు ధరించిన కటంగా సైనికులు నిన్న భారత బలాల ఆధీనంలో వున్న "కసాపా" స్థావరంపద్ద దాంబరిపారు. సమితి సైన్యం ఎదురుకాల్పడంతో పలుగురు కటంగీయులు మరణించారు.

కటంగాసైన్యంలో భారత పటాలం సాహసం, పోరాటం, ప్రశంసనీయమని సమితివర్గాలు భావిస్తున్నవి. చర్య జయప్రదంగా ముగియడానికి సమితిసేనాని జనరల్ ప్రేంచంద్ నేర్పుకారణమని గ్రహిస్తున్నారు. ఏదాదిగా ఈయన వివిధదేశాల బలాలను ఒకే దళంగా ఏర్పరచి నుంచి క్రమశిక్షణ అలవడేట్లు చేయగలిగారు. ఎలిజబెత్ విల్లీలోను, ఆపరిసరాలలోను జరిగిన పోరాటంలో భారత పటాలం బ్రిగేడియర్ పరోవ్లా అధ్వర్యాన ప్రధాన పాత్రను నిర్వహించింది. కిపుసివద్దకూడా పరిస్థితులవలికి భారత సాయుధశకటాలే ముందుండి దారిచూపాయి.

ఎలిజబెత్ విల్లీలో డిసెంబరు 27 న రెండవ, ఐదవ, గూర్కా రైఫిల్స్, వాల్వపడ్రాసు రెజిమెంటు, పోరాటంలో పాల్గొన్నాయి. మర్నాడు కరేలియావద్ద గల కటంగా సైనిక కార్యస్థానాన్ని పట్టుకున్నాయి. 29 న రాజపుటానా దళం రోడ్డు అవరోధాలు తొలగించి విమానాశ్రయాన్ని వశపరచుకున్నది.

కటంగాలో పోరాటం ప్రారంభమైనది లగాయితు 10 మంది కటంగా సైనికులు చనిపోయారు. 21 మంది ఖైదీలుగా చిక్కారు.

భారత ట్యాంకులు అండతో ఎథియోపియన్ బలాలు -కీ-బెర్స్ అనే ప్రధాన వత్రు పరిశ్రమ కేంద్రాన్ని వశపరచుకున్నవి.

జాదత్‌విల్లీలో కటంగా మంత్రిమండ్రం ఒక ప్రకటనచేస్తూ బ్రిటిష్ విదేశమంత్రి శ్రీ హోంచేసిన ప్రతిపాదనలు ఆధారంగా ఎలిజబెత్ విల్లీకి తిరిగివెళ్లడానికి షోంబే అంగీకరించారని తెలియజేసింది. ముందు కటంగా నేషనల్ బ్యాంకు అధ్యక్షుడు లియోపోల్డ్‌విల్లీ వెళ్లి యూనియన్ మైనరీకింద విదేశ రాబడి విభజన జరిపించాలని, షోంబేకు స్వేచ్ఛగా తిరిగే అవకాశ మివ్వాలని సూచించింది.

1963 అంతర్జాతీయ ఉద్రిక్తత తగ్గే సూచన

"యుద్ధాలు మొండి విషయాలు" అని పెక్కు సంవత్సరాలక్రితం లెనిన్ అన్నారు. వారి తర్వాత సోవియట్ పార్టీ అధ్యక్ష పదవిని అలంకరించిన రెండవవ్యక్తి శ్రీ నికితా క్రుశ్చేవ్. ఇటీవల ఆ మాటలను ఉదహరించబుట్టే, శ్రీ క్రుశ్చేవ్ ఇదివరలో విశ్వసించిన దానికన్నా రష్యా రాజకీయ జీవితంలోని ఇటీవలి సంఘటనలు ఎక్కువ మొండిగా ఉన్నవని ప్రాక్పశ్చిమ సంఘర్షణకు అలవాలమైన బెర్లిన్ వాసులు భావించటానికి తగినంత కారణముస్నది.

1963 లో రష్యా వ్యవహారంలోనూ, యావత్తు కమ్యూనిస్టు ప్రపంచం వెనక్కి తగ్గటానికి కృషి చేస్తాయనే నమ్మకం బెర్లిన్ వాసులకు బర్లిన్ లాంటిలా ప్రాచ్య శిబిరానికు దగ్గరగావున్న రాజధాని ప్రజలకు తోస్తున్నది. ఇది రష్యన్ నాయకుల ధోరణిలో మార్పు నానాటికి మరింత స్పష్టంగా కానవచ్చే సమయం కూడా కావచ్చును. ప్రస్తుతం లభిస్తున్న సూచనల పల్ల రష్యా శ్రీ క్రుశ్చేవ్, వారి అనుయాయులను కమ్యూనిజానికి ద్రోహులుగా ఆరోపించిన చైనాతో వైషమ్యాలు మరింత పెద్దవైనాసరే సంఘర్షణలను తెచ్చిపెట్టే ఉద్దేశాలను వెనక్కునెట్టి, శాంతియుత సహజీవనానికి కృషిచేయనున్నట్టు తెలుస్తున్నది.

శ్రీ క్రుశ్చేవ్ ధోరణి మెత్తబడటానికి క్యూబా, బెర్లిన్, సంఘర్షణల్లో వారు తగ్గవలసి రావటమే కారణమని చెప్పుకోవటం న్యాయమే అయినప్పటికీ, రష్యా సిద్ధాంతాన్ని నిర్ణయించటంలో సదా ప్రముఖపాత్రను వహించే స్వదేశంలోని పెక్కు అంశాలు ఈ విషయంలో ఎక్కువ ప్రాధాన్యత వహించి ఉండవచ్చును.

అణ్వస్త్రాలు, వ్యోమ నౌకలఉత్పత్తిలో పోటీపడుతూ కూర్చోవటానికి రష్యా ప్రస్తుత ఆర్థిక స్థితిగతులు అనువుగా లేవనేందుకు సాక్ష్యాధారం ఉన్నది. దేశంలోని మధ్య ప్రాంతంలో ఆరష్యా ఆర్థికమంత్రి సమర్పించిన బడ్జెట్ అంచనాలో ఆయుధాలకు 16.1 శాతం డబ్బు కేటాయించబడింది. క్రిందిటేడు ఆయుధాలకు 16.7 శాతం కేటాయించబడింది. బెర్లిన్ సంఘర్షణవల్ల ఈ ఏడాది కేటాయింపు స్వల్పంగా తగ్గింది. ఈ ఆర్థిక స్థితిగతులను ఎదుర్కోవాలంటే శ్రీ క్రుశ్చేవ్ మాంసం, రొట్టె, పాలు ఎక్కువగా సరఫరా చేయటానికి, గృహవసతులను ఎక్కువగా కల్పించటానికి ప్రజల కిచ్చిన వాగ్దానాలను వెనక్కు తీసుకోవలసి యున్నది.

శ్రీ క్రుశ్చేవ్ బహిరంగంగా అంగీకరించిన విధంగా వ్యోమనౌకా తయారీ, ఆహారోత్పత్తి రెంటికీ పూనుకోవటానికి రష్యా ఆర్థిక స్థితిగతులు అనువుగా లేవు. అంతరిక్షప్రయోగాలలో ముందుకుపోవాలని శ్రీ క్రుశ్చేవ్ నిర్ణయం చేసుకున్నా, క్రీస్తీయరంగంలో అమెరికా సాధించిన అగ్రస్థానాన్ని రష్యా చేరుకోగలదనటానికి ఆధారాలు అంతగా కనబడటంలేదు. ముఖ్యంగా అమెరికాకు గ్రేట్ బ్రిటన్, ప్రాన్సు వంటి పురోగమించిన పారిశ్రామిక రాజ్యాలు సంవత్సరతోడై వచ్చినప్పుడు రష్యా, అమెరికాతోపాటు పోటీకి నిలబడే అవకాశం కనబడదు.

వ్యోమనౌకలఉత్పత్తి తక్, ఆయుధోత్పత్తికి మరికొంత పెట్టుబడి పెడితే రష్యా ఆర్థిక రంగానికి ఎటువంటి నష్టం కలుగరుందో 1963 సంవత్సర ఫలితాల్లో కానవస్తుంది. రష్యా ఆర్థిక సౌభాగ్యానికి వ్యవసాయం ఆయువుపట్టు. 5 ఏళ్ళ పరిపాలన తర్వాత శ్రీ క్రుశ్చేవ్ ఇంకా రష్యా రైతుని వాస్తవిక ఆధునిక రాజ్యం స్థాయిలో ఉత్పత్తిక్షేత్రాలుకునేలా చేయవలసియున్నది.

1958 లో రష్యాలో పంటలు విస్తారంగా పండిన వెనువెంటనే శ్రీ క్రుశ్చేవ్ ప్రధాని పదవిని చేపట్టారు. ఆ ఏడాది ధాన్యం 141,200,000 టన్నులు పండింది. 1962 లోని ఉత్పత్తి 142,000,000 టన్నులు. 1958 లోని పంటకన్నా గది కొద్దిగా ఎక్కువే. కాని, మరో రెండు విషయాలను ఆలోచించవలసియున్నది. 1958 లోని పంట 125,200,000 హెక్టార్లపై సాగింది. 5 ఏళ్ళ తర్వాత ఇంచుమించు అంతే పంటను పండించటానికి 142,000,000 నుండి 144,000000 హెక్టార్ల నేలను వినియోగించవలసి వచ్చింది. ఇది మునుపటికన్నా 13 శాతం అధికం. 1958 తర్వాత రష్యాలో 13,000.000 మంది నగరాలు ఎక్కువయ్యారు. అ

రక్షణనిధి సేకరణలో గుంటూరుజిల్లా ముందంజ

మంగళగిరి, తెనాలిప్రాంతం విరాళాలు

తెనాలి, డిసెంబరు 31 : రక్షణనిధికి వసూలైన విరాళాలమొత్తం రు 201378-22 న. పై. టు, యిచ్చిన యిక్కడి జరిగిన బహిరంగసభలో ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవ రెడ్డికి ముఖ్యులు పరిషత్ అధ్యక్షులు శ్రీ అంపాటి పరీక్షాత్మాయ్య అందజేశారు.

పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ తన్వా శ్రీరాములు ముఖ్యమంత్రికి పౌర సన్మాన పత్రాన్ని సమర్పించారు. ముఖ్య మంత్రి గూంట్లూరు, దేంకోసం చేసే సేవాత్మగల విషయంలో రాష్ట్రంలోని జిల్లాలలో గుంటూరు, తాలూకాలలో తెనాలి ముందుండేవని, అదేవిధంగా ప్రస్తుతపు రక్షణ కృషిలో కూడా నాయకత్వం వహించాలనిలన్నారు.

తరువాత అర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, మంత్రి శ్రీ అంపాటి వెంకట్రామయ్యగార్లు మాట్లాడుతూ రక్షణ కృషికి ప్రజా సహకారాన్ని అర్థించారు.

ముఖ్యమంత్రికి వేసిన పూలమాలను వేలం వేయగా శ్రీ కన్నెగంటి రెడ్డమ్మ రు 6116 లకు కొన్నారు. ఎడ్లపల్లి పంచాయతీ అధ్యక్షుడు శ్రీ మన్నే సత్యనారాయణ 175 గ్రాముల బంగారు 'టాప్' ని రక్షణ నిధికిగాను ముఖ్యమంత్రికి సమర్పించారు. మున్సిపల్ 2 వ వార్డు శానిటరీ ఉద్యోగులు సమర్పించిన 75 గ్రాముల వెండి ఖడ్గమును (తాళ్ళూరు గురుమూర్తి రు 300 లకు వేలంపాడారు. శాస్త్రి షెడ్వర్క్స్ వారు సమర్పించిన పెన్సిల్ చేతికర్రలను శ్రీ దొప్పలపూడి సుబ్బారావు రు 150 లకు, శ్రీ లక్ష్మీ బచత్ సేఫ్ కంపెనీ వారు యిచ్చిన ఆతీర్థానం (శ్రీ తన్వా శ్రీరాములు రు 300 లకు వేలంపాడారు. శ్రీ తనుంభాక శ్రీరాములు (సమితి అధ్యక్షుడు) చేతి కర్రను రు 116 లకు. శ్రీ కుటుంబరావు ఖాదీ దుప్పటిని రు 60 లకు, శ్రీ గొల్లపూడి చంద్రమౌళీశ్వరరావు ఒక పాకెట్ బీడీలను రు 41 లకు, శ్రీ మన్నే వెంకటనారాయణ ఒక తెల్లని కుందేలును రు 60 లకు వేలంలో కొన్నారు; ఇవన్నీ రక్షణనిధికి విరాళాలుగా సమర్పించబడినవి, యుద్ధరంగంలోని జవాన్లు ఉపయోగార్థం శ్రీ వసుమతి బంగారు భోట్టు 300 పేనాలు ముఖ్యమంత్రికి సమర్పించారు. శ్రీమతి కొత్తపల్లి యామినీదేవి 4 బంగారు గాజులు, శ్రీమతులు మోదుకూరి పున్నమ్మ ఒక గాజు, శ్రీయుతులు చందలూరి సత్యనారాయణ, బాతుల పెద రామయ్య, ఎల్. ఎల్. వి. జి. కృష్ణమూర్తి (కేతవరం పంచాయతీ అధ్యక్షుడు), అట్లూరి రంగారావు అండ్ బ్రదర్స్, ఎం. ఆర్. వి. సత్యనారాయణ రాజు, జొన్నలగడ్డ ప్రభాకరరావు, గడిబండి చంద్రరెడ్డి, వెగళ్ళ నారాయణ, కొల్లిపర వెంకటేశ్వరరావు కృష్ణ, చందలూరి శివరామ కృష్ణ, చవుకుల శ్రీరంగ నాయకులు, ఉయ్యూరు వాగయ్య తలా ఒక్కొక్క బంగారు ఉంగరము. శ్రీ సంపతి కోటయ్య 2 బంగారు ఉంగరాలు. కొత్తపల్లి అన్నపూర్ణమ్మ ఒక బంగారు ఉంగరం; శ్రీ కన్నెగంటి రెడ్డమ్మ ఒక రివాల్వర్ రక్షణనిధికి విరాళంగా సమర్పించారు.

ముఖ్యమంత్రికి సమర్పించబడిన నగదు విరాళాల వివరం : తెనాలి పట్టణ ప్రజారక్షణ సంఘం రు 40116; శ్రీ కె. రెడ్డెమ్మ రు 50 వేలు (గుంటూరు జిల్లా కేంద్ర సహకార్యా బ్యాంకు సిబ్బంది సమూళ్లు); కూచిపూడి పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ కె. ఉమామహేశ్వరరావు రు 18046; పి. ధనంజయరావు (ఆర్. డి. ఓ—రేపల్లె పట్టణంలో వసూలైన విరాళాల మొత్తం) రు 15886; కొల్లిపర సమితి అధ్యక్షుడు (జి. వెంకటరామిరెడ్డి) రు 13721; రేపల్లి సమితి అధ్యక్షుడు (శ్రీ ఉన్నవ చింతయ్య రు 13307, 20 సవరనుల బంగారు; లమ్మతలూరు పంచాయతీ సమితి అధ్యక్షుడు (శ్రీ జొన్నకూటి అదినారాయణ రు 10334.58 న. పై.; చుండూరు వాన్‌బ్లాక్ సమితి అధ్యక్షుడు (శ్రీ ఉయ్యూరు వీరారెడ్డి రు 6679; పల్లనట్ల సమితి అధ్యక్షుడు (శ్రీ కుంచా కోటయ్య రు 6457; తెనాలి కమీషన్ వ్యాపారులసంఘం రు 1220; డా. చదలవాడ కృష్ణయ్యచౌదరి రు 1116; (శ్రీ కల్యాణం అప్పారావు (నందివెలుగు పంచాయతీ అధ్యక్షుడు) రు 1116; చావాకుల శ్రీరంగనాయకులు రు 1116; తెనాలి టోకు వస్త్ర వ్యాపారులసంఘం రు 2వేలు; (శ్రీ నన్నపనేని అంగారావు రు 701-31 న. పై.; (శ్రీ నన్నపనేని గోపాలరావు రు 1533-70 న. పై.; పీపుల్స్ పబ్లిక్ స్కూల్ రు 1307-54 న. పై.; (శ్రీ ఎస్. వెంకటేశ్వర్లు రు1000; (శ్రీ తుమ్మపూడి రాజా ద్వారా వసూళ్ళు రు 753; ఓరియంట్ పబ్లిషింగ్ కంపెనీ రు 750; షేక్ ఇస్మాయిల్ అండ్ కంపెనీ రు 650; రు 558 చొప్పున ఇచ్చినవారు నలంద పబ్లిషర్స్, లక్ష్మీసత్యనారాయణ, రైస్ అండ్ ఆయిల్‌మిల్, మురళీకృష్ణ రైస్ అండ్ ఆయిల్‌మిల్లు, కొల్లూరి బ్రదర్సు, పెండోట సింకటరత్నం, డా, కొదాలిపున్నయ్యతాళ్ళూరి గురుమూర్తి, 516; గుడిబండి వెంకటరెడ్డి 500; బుర్రిపాలెం గ్రామస్థులు రు 450; శ్రీ వెంకటేశ్వరలాడీసు రు 409-77 న. పై.; సుపాలక్ష్మి బటర్ కంపెనీ మరియు రెడ్డి అండ్ కంపెనీ చెరొక రు 300; అటపాటి రామమూర్తి అండ్ కంపెనీ రు 282; మహాత్మా బాట్ట చుండరి రు 250; లక్ష్మీనృసింహా ఆయిల్ మిల్ రు 258; ఎస్. హెచ్. దావూద్ రు 250; రాఘవ రైస్‌మిల్, దుర్గా రైస్ మిల్, ఆంధ్రా రైస్‌మిల్, దుర్గా రైస్‌మిల్, ఘంటా జనెరేటర్స్, వెంకటాచారి [illegible] దాసరి లక్ష్మి రైస్‌మిల్ 232 రూ [illegible] పి. హెచ్. గురవయ్య చౌదరి 216; అర్థంశెట్టి వెంకటేశ్వర్లు 211; అన్నపరపు కోటయ్య 211; వాసవి జనరల్ స్టోర్సు, పి. హెచ్. లక్ష్మీనారాయణ అండ్ సి హెచ్. సుబ్బయ్య, దివిసీ వెంకటేశ్వర్లు సర్వాయపు వెంకటు నరసింహులు, ఇంగ్లీష్ చీప్ హౌస్ ఒక్కొక్క 201 రూ పాయలే పెట్టి కొన్నారు; సర్వంలక్ష్మీకాంత్, పై. సింగరిరావు, సం. లింగారెడ్డి, వి. ఆదినారాయణ, లక్ష్మీ జనరల్ స్టోర్స్, టి. లక్ష్మీనారాయణ, సుంకరాబాబ్, నిజాబా సబ్బు ఫాక్టరీ, అమరి పురుషోత్తం అండ్ కంపెనీ, ఎస్. వీరరాఘవరత్నం, ఆంధ్రఫార్మసీ జువెల్లరీమార్ట్, ధనలక్ష్మి ఫ్లోర్‌మిల్, లక్కరాజు వెంకటసుబ్బారావు తలా 200 రూపాయలచొప్పున; సుబ్బా రేషయ్య రు 158; తంగిరెడ్డి వెంకటేశ్వర్లు, రెడ్డి అండ్ కంపెనీ, కొమ్మూరు ఉల్లక్కి, పీనాడి ఫనవ్, పద్మజాధని సర్వనారాయణ, అంజనేయ జువెలరీ మార్ట్, పై. అంకినీడు తలా 150 రూపాయల చొప్పున; మేజర్ ఉల్లక్కి, జవాన్ల ఉపయోగార్థం రు 450 లు విలువచేసే దుప్పట్లను దుప్పట్లు విరాళంగా సమర్పించారు.

పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ తన్వా శ్రీరాములు వందనసమర్పణ చేశారు.

(స్వ. వి.)

రు. 25 వేలు, 120 గ్రాముల బంగారం

ముఖ్యమంత్రికి మంగళగిరి ఫిర్కాప్రజల సమర్పణ

మంగళగిరి, డిసెంబరు 31 : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి యీనెల 24 న మంగళగిరికి వచ్చిన సందర్భంగా, రక్షణనిధికి మంగళగిరి ఫిర్కా రక్షణ సంఘం సేకరించిన విరాళాలు మొత్తం రు 25వేలు, 120 గ్రాముల బంగారంను జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. శ్రావణకుమార్ ముఖ్యమంత్రికి సమర్పించారు.

ముఖ్యంమంత్రి మంగళగిరికి రాగానే వారికి శ్రీ ఉడుతా వీరాస్వామి, గుంటూరుతాలూకా కాంగ్రెసు ప్రధానకార్యదర్శి శ్రీ గోపాల పీరాంజనేయులు స్వాగతం చెప్పారు. ముఖ్యమంత్రివెంట అర్థికమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి, మున్సిపల్ పరిపాలనాశాఖమంత్రి శ్రీ అంపాటి వెంకట్రామయ్య, శాసన పరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీ జి. ఎస్. రాజున్నారు. సభలో ముఖ్యమంత్రికి వేసిన పూలమాల రు 1116లకు, అర్థిక మంత్రికి వేసిన పూలమాల రు 500లకు మున్సిపల్ పరిపాలనా మంత్రికివేసిన పూలమాల రు 300లకు, రు 25వేలతోపాటు సమర్పించబడిన రజత పోటిక రు 600లకు మంగళగిరి యువజన కాంగ్రెసు సమర్పించిన జోడెద్దులబండి రు 500లకు వేలంలో అమ్ముడుపోయినవి. సభకు జిల్లాకలెక్టరు అధ్యక్షతవహించారు. శ్రీ దామర్ల రమాకాంతరావు (ఎం. ఎల్. సి.) కృతజ్ఞతాభివందనములు పలికారు.

రక్షణనిధికి బంగారం ఉంగరాలు: గాజులు, మంగళసూత్రాలు, చెవిపోగులు వగైరా సమర్పించినవారు : శ్రీకాకుమంచి వెంకటసుబ్బయ్యచౌదరి, శ్రీమతులు నాగళ్ల హనుమయ్య, అన్నె శకుంతల, నాగళ్ల వనజాక్షి, కొత్త అదెమ్మ, దొరీపతిదేవి, గోలి దుర్గాప్రసాద్, కల్యాణం కోటీశ్వరమ్మ, ఎ.వి. ఆర్. తులసీ, వి. శ్రీరామమూర్తి, అన్నె సంజీవయ్య, కె. ఎల్. ఎస్. శాస్త్రి, గోలి వీరాంజనేయులు దామర్ల రమాకాంతరావు, కె. ఎస్. ఆర్. వీరాంజనేయులు, మాతక్కి కొండలరాయుడు, వసమా పార్థసారథి ప్రసాద్, గాదె బలరామమూర్తి, జి. హెచ్. ఆర్. నాయుడు, జి. కె. ఆర్. నాయుడు, ఆర్. ఎం. రామయ్య, గోలి నాగమణెమ్మ, అడపా భాస్కరరావు, కొంకా వెంకటరత్నం, తాయి విశ్వనాథం, టి. వీరాంజనేయులు.

పై మొత్తానికి నగదు విరాళాలిచ్చిన వారు : శీతానగరం పి. డబ్ల్యు. డి. కార్మికులు, మంగళగిరి మాస్టర్రుపీపర్సు సంఘం, సర్వోదయ నాట్యమండలి, సింహాద్రి వెంకటరంగారెడ్డి, పెనుమాకి జిల్లాపరిషత్ హైస్కూలు విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్కూలుకమిటీ, కృష్ణా సిమెంట్ కంపెనీ (దాదేపల్లి) శ్రీ పాలవాయల వెంకయ్య పోసాని (వనాశరావు, ఆవులబుచ్చయ్య, పి. హెచ్. ఎల్. నరసింహం, పాట్టిసుబ్రహ్మణ్యం, డి. నాగభూషణం, పుడుతా వీరాస్వామి, ప్రగడ అంజయ్య అండ్ బ్రదర్సు, వెగిళ్ల తాతయ్య, కె. వి. సుబ్బయ్యచౌదరి, డి. పుమామహేశ్వరరావు, పి. కృష్ణమూర్తి, మాధవరావు, (వగడ నరసింహం అండ్ సన్సు), అంబటి, వెంకటసుబ్బారావు, మాజేటి వెంకటేశ్వర్లు, బుర్లా శ్రీనివాసరావు, లక్ష్మీ విలాస్, గోలి కోటయ్య అండ్ సన్స్, వెంకటేశ్వర రాయసు పలిచేటి లక్ష్మీనారాయణ, వింజమూరి వెంకట రత్నం, వీరెంద్ర, అప్పారావు, త్రిపురనుల్ల గురునాథం, బోజనపల్లి నరసింహం, చక్కా వెంకట బాలకృష్ణారావు, అన్నపురెడ్డి వెంకటరామరెడ్డి, మర్రెడ్డి పోలిరెడ్డి, బి. రామరెడ్డి, పెద్ద చౌదరయ్య, కె. బుచ్చయ్య కృష్ణాయపాలెం సహకారసంఘం, (కృష్ణాయపాలెం) ఎం. వెంకటేశ్వరరావు, కె. శేషగిరిరావు, ఎం. సాంబశివరావు, కె. వెంకయ్య, ఆర్. నరాయణ, పుల్లెం నారాయణ, లింగినేని నాగభూషణ, గోపాలకృష్ణ టాకీస్, విజయలక్ష్మీ టాకీస్, మంగళగిరి పంచాయితీ కార్ నిర్వహణాధికారి, లంగ్రపు చేనేత పరిశ్రమాభివృద్ధి కేంద్రం పర్యవేక్షకులు, ఎ. వెంకట నరసయ్య, అప్పిరెడ్డి కోటిరెడ్డి, తత్కూరు (ప్రథమిక పాఠశాల విద్యార్థులు: గుండిమెడ విద్యార్థులు, వడ్డేశ్వరం విద్యార్థులు గోపువిజయలక్ష్మి, తాడేపల్లిలోని ప్యారీకంపెనీ ప్రతినిధులు, గాదెద్వారెడ్డి, పటేలెంలక్ష్మయ్య, కె.నిసుబ్బయ్యచౌదరి లక్ష్మీసిబ్బంది, పి. కేసవనారాయణ, సుబ్బరాయ గోపిరెడ్డి, మంగళగిరి 9, 10, 11 వార్డుల వారిపరిపాలనాధికారి, మూరెడ్డి వీరభద్రమయ్య, సుబ్బలక్ష్మీల వారు, సుబ్బమురళి పేనిలు, మహిళామండలి, (పేనిలవారు), మహమ్మద్ టీక్యాంటీన్, సనమూర్యం, జి. లక్ష్మీనారాయణ, ఎస్. చిన్నపరాజు, రామస్‌నాయుడ్ (మిలిటరీ హోటల్), మురళీకేఫ్, కె. వెంకటరెడ్డి, మాజేటి నాగేశ్వరరావు, గాంధి భోజనహోటల్, నెల్లూరు కేఫ్, డి. పేరయ్య, డి. వి. నారాయణ, వింజమూరి వీరాస్వామి మరి ఇతర పౌరులు, ఎస్. నారాయణస్వామి, కుప్పం ఆంజనేయులు, అబూబకర్(టీ హోటల్)అబ్దుల్ షుకూర్, షేకు మస్తాన్, పుప్పల రోశయ్య, షేకు జానీ, కాజా అబుద్దీనీబేక్, బొమ్మి వెంకటరెడ్డి, అన్నపురెడ్డి వెంకటరెడ్డి, జైభారత రైస్‌మిల్లు నూతక్కి, లక్ష్మీ సత్యనారాయణ రైస్‌మిల్లు (పెదవడ్లపూడి) రామచంద్రా రైస్‌మిల్లు, ధనలక్ష్మి రైస్‌మిల్లు, రామకృష్ణా రైస్‌మిల్లు, సి. కె. సన్ అయిల్స్ అండ్ రైస్‌మిల్లు, కరీమ్‌ఖాన్, జి. రామయ్య, టి. వెంకటేశ్వరరావు, యిండ్ల రాఘవయ్య, తిరుమలనెట్టి పిచ్చయ్య, షేకుమారాసాహెబు ఎం. వెంకటేశ్వర్లు, చిరుదాసు పిచ్చయ్య, జంజనం చినవీరాంజనేయులు, మహిళామండలి (పెదవడ్లపూడి), నమదిమల్ల వెంకటేశ్వర రెడ్డి (అత్కూరు), వి. నాగేంద్రరెడ్డి, (కాజ) అర్థరామయ్య, బి. హుసేన్‌రెడ్డి, గోలి శివరామయ్య, అప్పికట్ల అంజయ్య, సోముజనార్దనరావు, మరియు సోము కృష్ణారావు, సింహాద్రి శివరామరెడ్డి, కాజ విద్యార్థిసంఘం, సింహాద్రి సత్యనారాయణరెడ్డి, సింహాద్రి రామిరెడ్డి, వల్లా రామిరెడ్డి, అళ్ల సీతారామయ్య, బొన్నల సుబ్బారెడ్డి (నంబూరు), మందల్ల సాంబిరెడ్డి, భీమవరపు రామిరెడ్డి, కొండా (ప్రకాశిరెడ్డి, తియ్యగూరా వీరారెడ్డి, కొండాశేషారెడ్డి, బొన్నల అంజిరెడ్డి, గుజ్జల వెంకటరెడ్డి, బొన్నల రామిరెడ్డి, బొమ్మిరెడ్డి సత్యనారాయణకంపెనీ బి. వి. నరసింహం, సిహెచ్ తాతయ్య, వెంకటేశ్వర రైస్‌మిల్లు, వజ్రేశ్వరం, తరణం పకీరయ్య (పెదవడ్లపూడి, కొండా పున్నారెడ్డి, ఎన్. వి. రంగారెడ్డి, ఎం. ఆర్. మునియ్య, నిడమర్రు ప్రాథమికపాఠశాల కమిటీ గాదెరెడ్డి సుబ్బారెడి, (కంచనపల్లి), సుంకర వెంకటేశ్వరయ్య (చినకాకాని), చెరుకు సాంబయ్య (చేతవుడి), భీమరెడ్డి, రామిరెడ్డి, కుంచపల్లి (గ్రామస్థులు, నాగళ్ల రామకృష్ణయ్య (వసూళ్లు), మేకా నారాయణరెడ్డి, చక్కా వెంకటరత్నం, కాజ దక్షిణవీధి రెడ్లసంఘం, చిర్రావూరు హనుమంతాచార్యులు, భీమరెడ్డి శివిరెడ్డి (రామచంద్రాపురం), పుత్రే వెంకటరెడ్డి, మంగళగిరి 10వ వారు ప్రాథమిక పాఠశాల, దామర్ల బుచ్చిరెడ్డి, కూనరి రాఘవయ్య భీమరెడ్డి రామిరెడ్డి, గంజ నారాయణ, చాగంటి సాంబిరెడ్డి (కుంచిపల్లి) పి. ఎచ్, సాంబిరెడ్డి మేకా శ్రీనివాసరావు, యనుముల సుబ్బారావు, గోగుల నాగేంద్రరెడ్డి, చల్లం సుందరరావు రెడ్డి. (స్వ. వి.)

కటాంగాలో ముఖ్యపట్నాలు సమితివశం

ప్రతిఘటనకోసం స్వదేశానికి షోంబే పునరాగమనం: యుద్ధంలో భారత్ సైన్యం ప్రధాన భూమిక

న్యూఢిల్లీ, డిసెంబర్ 31 :

కటంగా పడమటి ప్రాంతంలోని కామినా పట్నంకూడా సమితి సేనలవశం అయింది. దీనితో ప్రధానపట్నాలుమూడూ సమితి స్వాధీనమైనాయి.

ఇది ఇట్లావుండగా, రేపుఉదయంలోగా లొంగిపోకపోతే కటాంగా విమానాలన్నిటినీ ధ్వంసంచేయుట మొదలుతుందని సమితి అధికారులు ప్రకటించారు.

కటంగా నాయకుడు షోంబే రొడీషియా నుంచి స్వదేశానికి తిరిగి వచ్చారనీ, సమితి ప్రతిఘటన ఏర్పాటు చేయబూనికి ఆయన సంకల్పించారనీ తెలిపింది. రొడీషియా ఫెడరల్ ప్రధాని సర్‌రాయ్ వెలన్‌స్కీ శాలిస్బరీలో ఒక ప్రకటనచేస్తూ, (షోంబే కొన్ని విషయాలపై తమను సంప్రతించి సలహాపొందేందుకు అక్కడికి వచ్చినట్లు వెల్లడించారు.

శ్రీ షోంబే, ఆయన సహచరులైన మంత్రులూ ఎలిజబెత్‌విల్లీకి నిరాటంకంగా రావచ్చునని, అయితే, సమితి సిబ్బందిమీదికి స్థానికుల్ని పురికొల్పి, సమితిచర్యకు ఆటంకం ఏమీ కలిగించరాదనీ సమితి ప్రతినిధి ఒకరు ప్రకటించారు. కటంగా సాయుధ పోలీసుదళం ప్రధానాధికారులు, కాంగో ఏకీకరణకు సమితి ప్రధానకార్యదర్శి సూచించిన పథకంక్రింద విధేయప్రమాణం స్వీకరించేవరకూ, ఆదళాన్ని శత్రుసేనగా పరిగణించట మవుతుందని కూడా ఆయన అన్నారు.

సమితి అధికారులు ఎలిజబెత్‌విల్లీలో రాత్రి 8 గంటలనుంచి తెల్లవారి 6 గంటలవరకూ కర్ఫ్యూ విధించారు. 5 గురికంటే ఎక్కువ మంది గుమిగూడరాదని ఉత్తరువు చేశారు. కనిపిస్తే కాల్చివేస్తామని దోపిడీముఠాలకు హెచ్చరిక చేశారు.

ఇంతవరకూ కటంగా సాయుధదళంవారు 9 మంది హతమైనట్లు, 18 మంది పట్టుబడినట్లు తెలిసింది. సమితి సేనలో ఒక భారతీయ అధికారీ, ఒక భారతీయుసైనికుడూ చనిపోయారు.

కటంగా పౌరజనంపై సమితిసేన ఎటువంటి హింసా కాండా జరపలేదనీ, షోంబే వర్గం, సమితి సేనను అప్రతిష్ఠపాలు చేయాలనే తలంపుతో లేనిపోని పుకార్లు పుట్టిస్తోందని, సమితి సర్వసేనాని జనరల్ ప్రేమ్‌చంద్ అన్నారు.

సమితి ఒప్పు

అమెరికా సమర్థన: సయోధ్యకు ఇక ప్రయత్నం జరగాలి

వాషింగ్టన్, జనవరి 1 : కటాంగాలో సమితి జరిపిన చర్యలవల్ల చాలా ప్రయోజనం చేకూరిందని అమెరికా ప్రభుత్వం భావిస్తున్నది.

ఇక ఇప్పుడు కాంగోలో సమితివథకాన్ని అనుసరించి సయోధ్యను కుదర్చడానికి ప్రయత్నం జరగవలసివున్నదని అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు స్పష్టంచేశారు.

సమితికార్యదర్శి ప్రకటనపై వ్యాఖ్యానంగా ఆయన ఈ మాటలు చెప్పారు.

కటంగాలో పౌరజనంపై సమితిసేన ఎటువంటి హింసా కాండా జరపలేదు

కటంగా నాయకుల కుత్సితం

కటంగా నాయకులు కుత్సితంగా వ్యవహరిస్తున్నారనీ, అయినప్పటికీ, కాంగో ఏకీకరణకు తోడ్పడే ఏ సూచనను వారు చేసినా ఆలోచించేందుకు తాము సిద్ధమనీ కాంగో కేంద్రప్రభుత్వం నేడు ప్రకటించింది. కటంగా వారి కుత్సితాన్ని వెల్లడించే అనేక సంఘటనలతో కేంద్ర ప్రభుత్వం ఒక శ్వేతపత్రం ప్రచురించింది.

కాంగో సమస్య పరిష్కారానికి అడ్డుపడుతున్నది పాశ్చాత్య రాజ్యాల కుతంత్రాలేనని, లేకపోతే సమితిసేన తన సమస్యను వీనాడో పరిష్కరించివేసేదని రష్యన్ వార్తాసంస్థ టాస్ నేడొక ప్రకటన చేసింది.

ఆఫ్రికా స్వాతంత్ర్యోద్యమ నాయకులు కాంగో ఏకీకరణ సందర్భంలో తాము ఏమి తలపి, కేంద్ర ప్రభుత్వాన్ని పూర్తిగా బలపరుస్తున్నట్లు ప్రకటించారు.

రక్షణనిధికి శ్రీ అల్లూరి దంపతుల విరాళం

హైదరాబాద్, జనవరి 1 : దేశరక్షణనిధికి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు శాసన పరిషత్ సభ్యునిగా తమకువచ్చే ఒక్కమాసం జీతాన్ని యిస్తామని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యకు నిన్న తెలియజేశారు. (శ్రీ సత్యనారాయణరాజు భార్య శ్రీమతి అన్నపూర్ణమ్మ ఒకజతి బంగారు గాజులను దేశరక్షణ నిధికి సమర్పించారు; శ్రీ బ్రహ్మయ్య నిన్నసాయంత్రం (శ్రీ అల్లూరిని ఉస్మానియా ఆస్పత్రిలో యోగక్షేమాలు విచారించి వచ్చారు. (శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు కుశలత పొందుతున్నారు.

శ్రీ మెహిదీనవాజ్ జంగ్

హైదరాబాద్ డిసెంబరు 31 : గుజరాత్ గవర్నరు శ్రీ మెహిదీనవాజ్‌జంగ్ 4 వ తేదీన ఉదయం 7 గంటలకు బొంబాయినుండి సికింద్రాబాద్ స్టేషన్‌లో దిగుతారు. 5 వ తేదీన బయలుదేరి కామారెడ్డి వెడతారు. 8 వ తేదీన తిరిగి వచ్చి జనవరి 17 వ తేదీన బయలుదేరి బొంబాయి వెడతారు.

జూలజీలో డాక్టరేట్

హైదరాబాద్, డిసెంబరు 30 : శ్రీ కె. శశిరబాబు జంతుజీలో డాక్టరు పదవికి అర్హులని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం సిండికేటు నిశ్చయించింది.

మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి

హైదరాబాద్, జనవరి 1 : ముఖ్యమంత్రి శ్రీ వీరం సంజీవరెడ్డి, ఇతర మంత్రులు డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు బేగంపేట విమానాశ్రయంలో శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రికి స్వాగతము చెప్పారు.

(శ్రీ శాస్త్రి 9 అక్కడనుండి నేరుగా బిర్లా మ్యూజియంకు వెళ్లి రెండుగంటలసేపు అక్కడ దర్శించి అపూర్వ వస్తువులను సందర్శించారు.

శ్రీ పాటిల్ యువజనసభలో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ వాణిజ్యమండలుల సమాఖ్య సమావేశానికి పోజరయ్యారు. సాయంత్రము లలితభారత పారిశ్రామిక ప్రదర్శనమందు ప్రారంభోత్సవము చేశారు.

కేంద్ర మంత్రుల గౌరవార్థము ముఖ్యమంత్రి తమ నివాసములో విందుచేశారు.

ముంచినీటి సప్లై, మురికినీటి పారుదల ఏర్పాట్ల పరిశీలన

మంత్రి శ్రీ అంపాటి అధ్యక్షతన నిపుణులసంఘం ఏర్పాటు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 1 : ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల వ్యవహారాల మంత్రి శ్రీ అంపాటి వెంకట్రామయ్య అధ్యక్షతను ఆంధ్రప్రదేశ్‌లోని పట్టణాలు, మేజర్ పంచాయతీల మంచినీటి సరఫరా మురికినీటి పారుదల ఏర్పాట్ల పరిశీలనకు ఒక నిపుణుల సంఘము నిర్మడినది. ఇందులోగల 8 మంది నిపుణులలో డా॥ కె. ఎల్. రావు, ప్రధాన ఇంజనీరు శ్రీ టి. ఎ. నరసింహారావు ప్రభృతులు ఉన్నారు. రాష్ట్రములో మంచినీటి, మురుగునీటి సరఫరా సదుపాయాల అమలు కొత్తగా ఏవి పట్టదారకు యీ ఏర్పాటు చెయ్యవలసిందని ఒక ప్రశ్నావళి తయారుచేసి సంప్రదించారు. మంచినీటిసరఫరా నిర్వహక మండలుల ఏర్పాటు గూర్చిగూడా వీరు పరిశీలిస్తారు. ప్రస్తుతపు పన్ను ఆర్థిక వ్యవస్థలో ప్రజలతక్షణ అవసరాల తీర్చడానికి యీ నిపుణుల సంఘం మార్గాన్వేషణ చేస్తుందని శ్రీ వెంకట్రామయ్య చెప్పారు.

రాజధానిలో కొత్త బహుమతి బాండ్లు

మంత్రి సదాలక్ష్మిచే ప్రారంభోత్సవం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 1 :—"జాతీయ పాడిపు పుద్యమం ఉద్దేశ్యము కేవలం ప్రజాధనము ధనము సేకరించడముగాదు. మన మనుగడకు, స్వాతంత్ర్యమునకే మన్నువల్పింది. అందువలన మనము ఉదారముగా విరాళాలిస్తుదానికి, పదుపు పెట్టడానికి ముందుకు రావాలి" అని ధర్మాదాయాల మంత్రిణి శ్రీమతి టి. యస్. సదాలక్ష్మి నేడు జనరల్ పోస్టాఫీసులో ప్రీమియం ప్రయిజుబాండ్ల పథకమును ప్రారంభిస్తూ చెప్పారు. ప్రారంభోత్సవ సూచకముగా మొ. రు 100 ల విలువగల మొదటి బహుమతి బాండును తీసుకున్నారు.

అసాధారణ పరిస్థితి ఏర్పడిన ఈ సమయంలో దేశ ఆర్థిక పునాదిని పటిష్టము చేయడానికి, రక్షణ కృషిని పెంపొందించడానికి జాతీయ పొదుపు పుద్యమం చాలా అవసరమని మంత్రి చెప్పారు.

తివిన్నూబోర్డు మొదటి సభ్యుడు శ్రీ కె. అనంతరామన్ జాతీయ పొదుపు పుద్యమం ప్రాంతీయ డైరెక్టరు శ్రీ అబ్దుల్ హక్, పోస్టుమాస్టరు జనరలు శ్రీ పారంగపాటి పుట్టవానికి పలికారు.

చైనా-పాశ్చాత్య తగాదా

పరస్పరంలో పోరు మాత్రమే : కృశ్చేవ్

పాశ్చాత్య రాజ్యాలకు రష్యాప్రధాని హెచ్చరిక

మాస్కో, జనవరి 1 : కొత్త సంవత్సరాదిని పురస్కరించుకొని క్రెమ్లిన్‌లో జరిపిన ఒక విందులో మాట్లాడుతూ, రష్యా ప్రధాని కృశ్చేవ్ పాశ్చాత్య దేశాలకు 'హస్తపిక దృక్పథంతో కూడిన ఒక హెచ్చరిక' చేశారు. కమ్యూనిస్టు కూటమిలో విభేదాలను ప్రస్తావించి అవి 'కుటుంబ కలహా'లన్నారు.

ఆటపాటగా ఉన్నమిస్తూ, పదేపదే చేయుచు పూపుతూ శ్రీ కృశ్చేవ్ ఇట్లా అన్నారు 'మాకు శాంతి కావాలి శాంతిలోనే మేము పోరాడుతున్నాం. కాని పెట్టుబడిదారీతత్వం మమ్మల్ని ముట్టడిస్తే, కొన్నిగంటలలోనే వారిని హతమార్చుతాము. కొత్త సంవత్సరం ప్రారంభంలో నేను చెప్పున్న దేదిరింపు కాదిది. ఒక హెచ్చరిక. వాస్తవిక దృక్పథంతో కూడిన హెచ్చరిక.

సామ్రాజ్యవాదులు సామ్యవాద కూటమిలో విభేదాలను గురించి పేమిటో అంటున్నారు. అవి పున్నమాట నిజమే. కాని అవి కేవలం కుటుంబ కలహాలవంటివి. మా విభేదాలను అవకాశంగా తీసుకొని పెట్టుబడిదారీ వర్గం ఏదైనా చేయుదామనిస్తే, మేమంతా కలిసి దానితో పోరాడతాం.

తూర్పు జర్మనీకి కృశ్చేవ్ సందేశం

బెర్లిన్, జనవరి 1: జర్మనీ శాంతి సంధి, పశ్చిమ బెర్లిన్ పరిష్కారం, మొదలైన విషయాలు ఇంకా ఎంతమాత్రం వాయిదా వేసేందుకు వీలులేదని, వాటిని వెంటనే పరిష్కారం చేసుకోవలసి వున్నదని తెలియజేస్తూ రష్యా ప్రధాని శ్రీ కృశ్చేవ్ తూర్పు జర్మనీ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ వాల్టర్ ఉల్‌బ్రిట్‌కు మూడవ సంవత్సర సందేశాన్ని పంపించారు.

అత్యవసర అంతర్జాతీయ సమస్యలను అనావశ్యంగా పరిష్కారం చేసుకోవలసిన అవసరం క్యూబావ్యవహారంలో అభివ్యక్తమైందనీ ఇవి పరిష్కారం కాకపోవడంలో ప్రమాదం వున్నదని గూడా ఆయన అన్నారు.

సమస్య ఎంత జటిలమైనా బలప్రయోగం తగదు

పెకింగ్‌లో సిరిమావో ప్రసంగం

పెకింగ్, జనవరి 1 : సమస్య ఎంతజటిలమైనా దానిని ఆయుధ బలప్రయోగంతో పరిష్కరించుకోవడం తగదని, ఆఫ్రేషియా రాజ్యాలలో అగ్రరాజ్యాలయిన భారత్—చైనాలమధ్య తిరిగి స్నేహసంబంధం నెలకొనేట్లు చూడాలని కొలంబో సమావేశాన్ని తాము జరిపించినట్లు సింహళప్రధాని (శ్రీమతి బండారునాయకే నిన్న ఇచ్చట మాట్లాడుతూ అన్నారు.

ఈ రెండు పెద్దరాజ్యాలమధ్య పరిష్కారం కాని తగాద

గ్రామీణ వలంటీరు దళాల నిర్మాణానికిగాను 27 అఖిలభారత వలంటీరు సంఘాల ప్రతినిధులు డిశంబరు 29-న ఢిల్లీలో సమావేశమైనారు. కేంద్ర సమాజవికాస కార్యక్రమాలశాఖమంత్రి శ్రీ ఎస్. కె. డే దీనికి ప్రారంభోత్సవం చేశారు. శ్రీమతి దుర్గాబాయమ్మ, శ్రీమతి ఇందిరాగాంధీ, మంత్రి శ్రీ బి. ఎస్. మూర్తిగార్లను కూడా ఈ చిత్రంలో చూడవచ్చు.

చిన్నపరిశ్రమలకు అడ్వాన్సులు ఇచ్చే పరపతి సంస్థలకు హామీ

శాశ్వత ప్రాతిపదికపై దేశవ్యాప్తంగా పథకం అమలుచెయ్యాలని నిర్ణయం

బొంబాయి, జనవరి 1:

చిన్నతరహా పరిశ్రమలకు మంజూరు చేసిన అడ్వాన్సులకు హామీ ఇచ్చే పథకానికి కేంద్ర ప్రభుత్వం శాశ్వత ప్రాతిపదిక కల్పించింది.

వెంటనే అమలులోకివచ్చే ఈ నిర్ణయాన్ని అనుసరించి పథకాన్ని దేశవ్యాప్తంగా అమలు జరిపిస్తారు.

పథకాన్ని ఇకమీదట కూడా రిజర్వుబ్యాంక్ బొంబాయి శాఖలోని పారిశ్రామిక పెట్టుబడి విభాగం నిర్వహిస్తుంది. దీనినే "హామీ ఇచ్చే సంస్థ"గా పేర్కొనటం జరిగింది.

1960 జులై 1వ తేదీన ప్రయోగాత్మక పద్ధతిగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. దేశంలోని 52 జిల్లాలలో ఇది అమలులోఉంది.

చిన్న పరిశ్రమలకు అడ్వాన్సులు ఇచ్చే సంస్థలు నష్టపడకుండా కొంతవరకూ కాపాడి, పరపతి పదుపాయాలను విస్తృతపరచటమే ఈ పథకం లక్ష్యమని రిజర్వుబ్యాంకు జారీచేసిన పత్రికా ప్రకటన తెల్పుతోంది. ఇలాంటి సందర్భాలలో కలిగే నష్టాలను అడ్వాన్సులు ఇచ్చే సంస్థలు, కేంద్ర ప్రభుత్వం సంచుకునే పదుపాయాన్ని ఈ పథకం కల్పించింది.

ఈ పథకంక్రింద ఏ ఒక్క అడ్వాన్సుకైనా ఇవ్వబడిన హామీని పురస్కరించుకుని; కలిగిన నష్టంలో లక్షరూపాయలవరకూ రాబట్టుకోవచ్చు.

దేశంలో చిన్నపరిశ్రమలకు అడ్వాన్సులు ఇచ్చే 93 పరపతి సంస్థలను ఎన్నుకుని వాటికి ఈ పథకం వర్తింపజేయటం జరిగింది. ఈ జాబితాలో 49 షెడ్యూల్డ్ బ్యాంకులు, 21 రాష్ట్ర సహకార బ్యాంకులు, 14 రాష్ట్ర ప్రభుత్వ పెట్టుబడి సంస్థలు, మద్రాసు పారిశ్రామిక పెట్టుబడిసంస్థ స్టేట్ బ్యాంకు దాని అనుబంధ బ్యాంకులు ఏడు ఉన్నాయి.

ఇతరబ్యాంకులు, పరపతిసంస్థలుకూడా ఈ పథకాన్ని వినియోగించవచ్చుగాని, అని ఇచ్చిన అడ్వాన్సులలో కనీసం 25% ఎన్నుకోబడిన పరపతిసంస్థలు ఇచ్చిఉండాలి; లేదా కలిగే నష్టాలలో కనీసం 25% భరించడానికి అట్టి సంస్థలు హామీ ఇచ్చివుండాలి, రెండుగాని, అంతకుమించిగాని ఎన్నుకోబడిన పరపతి సంస్థలు సమష్టిగా అడ్వాన్సులు మంజూరు చేయవచ్చు.

ఈ పథకం అవసరాలకు చిన్నతరహా పరిశ్రమలంటే రు 5 లక్షలకు మించని పెట్టుబడితో ఏర్పడిన సంస్థఅని నిర్వచనం చెప్పకోవలసి వుంటుంది. 1960 జూన్ 30 వ తేదీ తరువాత మంజూరుచేయబడిన అన్ని అడ్వాన్సులకు ఈ హామీ పొందవచ్చు.

హామీ ఏడునంవత్సరాలవరకూ వుంటుంది.

"అతిరహస్యం బట్టబైలు"

మద్రాస్, డిసెంబరు 31: కేంద్ర దేశీయ వ్యవహారాల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు ఇక్కడ పత్రికారచయితల సమావేశములో మాట్లాడుతూ తమవద్దకు 'రహస్యము' అని వ్రాసిన దస్త్రాలు వస్తూవుంటాయనీ తీరా విప్పి చూస్తే అందులో అతి రహస్యము ఏమీ వుండదని అన్నారు.

ఈ దస్త్రాలలోని విషయాలలో సగము పత్రికారచయితలకు తెలియజేస్తూవుంటే దేశానికి ప్రభుత్వానికి కూడా ప్రయోజనము వుంటుందన్నారు. దస్త్రాలను రహస్యముగా వుంచడము బ్రిటిష్‌వారినుండి వచ్చిన సంచితమని శ్రీ శాస్త్రి చెప్పారు.

వివిధమంత్రివర్గాలువీమిచేస్తున్నవో ప్రభుత్వ సమాచార ఉద్యోగులకే తెలియకుండా వుండనీ, అందువలన వార్తా క్షామం ఏర్పడి పత్రికారచయితలు ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టే వార్తలను సృష్టిస్తున్నారని అన్నారు.

మద్రాస్ రిపోర్టర్సు గిల్డులో మాట్లాడుతూ "మీ స్కూప్‌లు ఒకొక్కప్పుడు అద్భుతముగా వుంటాయని" శ్రీ శాస్త్రి చెప్పారు.

జాతీయ రక్షణ నిధికి నవయుగ ఫిలింస్ కృషి

విజయవాడ, డిసెంబరు 31: జాతీయ రక్షణనిధికి మొదటిసారిగా జి. యస్. రాజు గారిద్వారా 10 వేల రూపాయల చెక్కును సమర్పించారు. ఈ సంస్థ ఆఫీసుసిబ్బంది తమ ఒకరోజు జీతమును మొత్తము రు220.48 న. పై.,లు సమర్పించారు.

హైదరాబాద్ ఫిలిం వాణిజ్యమండలివారు రక్షణనిధికి సమర్పించడానికి ఏర్పాటుచేసిన సభలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి గారికి వేసిన పూలమాలను వేలంవేయగా నవయుగ ఫిలింస్ తరపున 1000లకు పాడి ఆ మొత్తమును రక్షణనిధికి సమర్పించారు.

విజయవాడ, గుంటూరు, గుడివాడ, ఏలూరు, విజయనగరం, అమలాపురం, చీరాల లారిపేట, కాకినాడలలో ప్రత్యేక చిత్ర ప్రదర్శనలు ఏర్పాటు చేసి తద్వారా వచ్చిన రు: 5459—99న. పై.,లను రక్షణ నిధికి సమర్పించారు.

రక్షణనిధికోసం రాష్ట్రపతి అవార్డు చిత్ర వారోత్సవములను విశాఖపట్నం, ప్రభాత్ టాకీస్‌లో 4—1—63వ తేదీ నుండి 10—1—63వ తేదీవరకు, హైదరాబాద్ దిల్వాద్ టాకీస్‌లో 11—1—63వ తేదీ నుండి 17—1—63 వ తేదీ వరకునిర్వాటు చేశారు. రాష్ట్రపతి బహుమతులను పొందిన తెలుగు చిత్రాలను ప్రదర్శిస్తారు. ఈవిధంగా వచ్చిన మొత్తమును జాతీయరక్షణ నిధికి సమర్పించబడుతుంది.

రాష్ట్రవార్తలు

పొట్టి శ్రీరాములు హైస్కూలు భవనం

రెవెన్యూ మంత్రిచే శంకుస్థాపన

అనంతపురం, డిశం 31: ఇక్కడ పొట్టి శ్రీరాములు హైస్కూలు ఆవరణలో నిర్మింపనున్న భవనానికి రెవెన్యూ మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి గత సాయంత్రం శంకుస్థాపనచేశారు. ఈ సందర్భంగా పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ డి. సి. నరసింహులు శెట్టి మంత్రిగార్కి సన్మాన పత్రమును సమర్పిస్తూ, అనంతపురం చెరువుకు పేరూరి ప్రాజెక్టు నీరు సరఫరా చేయవలెననియు, అనంతపురంలో స్త్రీల కళాశాలను ఏర్పాటు చేయవలయునని కోరారు.

మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి సన్మాన పత్రానికి సమాధానమిస్తూ, కళాశాల చదువు ఉద్యోగాల కొరకేనని, శరీరకష్టం చేయడము గౌరవ లోపమని భావించరాదని అన్నారు. ఈ సారి వర్షమువచ్చి ప్రాజెక్టుకు నీరు వచ్చినందున అనీరు చెరువుకు సరఫరా చేయవచ్చునన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ పి. నంజుండయ్య పాఠశాల నివేదికను చదివారు. శంకుస్థాపనకు మంత్రిగారు ఉపయోగించిన వెండితాపీని రక్షణనిధికి వేలంవేయగా రు. 116 లకు పోయింది. (స్వ. వి.)

చుండూరు ప్రాథమిక విస్తరణ పంచాయతీ

మంత్రి శ్రీ ఆలపాటిచే ప్రారంభోత్సవం

తెనాలి, డిశంబరు 30; తెనాలి తాలూకా చుండూరు ప్రాథమిక విస్తరణ పంచాయతీ సమితికి మున్సిపల్ పరిపాలనశాఖ మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య మొన్న ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు, గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షుడు శ్రీ కన్నెగంటి రెడ్డెమ్మ చౌదరిఅధ్యక్షత వహించారు. సమితి అధ్యక్షుడు శ్రీ ఉయ్యూరు వీరారెడ్డి మంత్రిగారికి సన్మాన పత్రమును; ఇద్దరు పద్మములు సమర్పించారు. మోదుకూరు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ మొవ్వా వీరారెడ్డి, శ్రీ రావిపాటి ఆంజనేయులు, శ్రీ వన్నవనేని వెంకటరావుగార్లు ప్రసంగించిన తరువాత, మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య మాట్లాడుతూ, కులమత తత్వములకు అతీతంగావుండి ఐకమత్యముతో సమితి పనులు సాధించుకోవాలని, రక్షణనిధికి ప్రజలు విరివిగా విరాలాలు ఇవ్వాలని సలహా యిచ్చారు. శ్రీ ఉయ్యూరు వీరారెడ్డి వందన సమర్పణతో సభ ముగిసింది. (స్వ. వి.)

కాటూరి కవి

శ్రీదీపాల పిచ్చయ్యశాస్త్రి సంతాపం

నెల్లూరు, డిసెంబరు 31: పూజ్యమిత్రులు కాటూరి వెంకటేశ్వరరావుగారు పరమపదించినారన్న వార్త పత్రికలో చూడగానే, నాసోదరుని కొలుపోయిన నాటి హృదయతాపము చెల్లుచిక్కివచ్చినది. వారు కొంతకాలముగా జబ్బుతో నున్నారని యెరుగుదునుగాని, ఇంతలో ఇట్టి దురంతవార్త వచ్చునని నే ననుకొనలేదు" అని ప్రముఖ విద్వాంసులు శ్రీదీపాల పిచ్చయ్యశాస్త్రిగారు సంతాప ప్రకటన చేశారు. ఆయన ఇంకా ఇలా అన్నారు:

"తిరుపతివెంకటకవుల భిక్షకోటిలో పింగళి లక్ష్మీకాంతముగారు, వేంకటేశ్వరరావుగారు ప్రత్యేక ప్రశస్తి వందినవారు. గురువులవలెనే వీరును జంటకవులై, అనర్గళ కవితాధారతో, అసాధారణ మేధా సంపత్తితో అవధానము లొనరించియు, రసవత్కావ్యములు రచించియు విశాల యశోవిరాజితులై, గురువుల పేరు నిల్పినారు.

లక్ష్మీకాంతము గారియందు వేంకటశాస్త్రిగారి తత్త్వము, వేంకటేశ్వరరావు గారియందు తిరుపతి శాస్త్రిగారి తత్త్వము నాకు గోచరించుచుండెడివి. తుదకు, జత కవిని బాసి స్వర్లోకమున కరుగుటలోను వేంకటేశ్వర రావు గారియందు తిరుపతి శాస్త్రిగారి సాదృశ్యమే వ్యక్తమైనది. ఇందు పరమార్థ మేమైనను కలదేమో!

కాటూరి కవిచంద్రుడు నిష్కళంక చరిత్రుడు. అమృతాత్ముడు. సకల సుకవి జేగీయమాన కళా వైభవముతో సారస్వత ప్రపంచమున బహుముఖముల ప్రకాశించి, నిజ కీర్తిచంద్రికలను లోకమున వెదజల్లి అస్తమించినాడు. ధన్యజీవి. ఆ సత్పురుషునియాత్మకు పరమేశ్వరుడు శాంతిని ప్రసాదించు గాక."

మార్కాపురంలో చుట్టుపట్లు కలరా

40 మంది మృతి

మార్కాపురం, జనవరి 1: గత 15 రోజులుగా యీపట్టణంలోను, చుట్టుపట్లగల దరిమడుగు, ఇరుపూరు, దేవరాజుగట్టు, వేములకోట, నాగులవరం, బోడపాడు, భూపతిపల్లి, నెల్లూరుజిల్లాలోని తానాగులవరం, గోరుగుంతలపాడు మొదలైన గ్రామాలలో కలరా వ్యాధిసోకి 40 మంది మరణించారని తెలియవచ్చింది.

ఆరోగ్యశాఖాధికారులు వ్యాధినిరోధకచర్యలు తీసుకుంటున్నారు. మార్కాపురంలో మిఠాయి దుకాణాలు మూసివేయబడినవి. లేవరమైతే హోటళ్ళనుకూడా మూసివేయటం జరుగుతుందని జిల్లా వైద్యశాఖాధికారి శ్రీ ఎ. వి. దామోదరం తెలియజేశారు. (స్వ. వి.)

నెల్లూరులో ప్రీమియం బహుమతిభాండ్ల విక్రయం

నెల్లూరు, జనవరి 1: ఇక్కడ 1963 ప్రీమియం బహుమతి భాండ్ల విక్రయానికి శాసనసభ్యుడు శ్రీ రేబాల దశరథరామిరెడ్డి నేడు ప్రారంభోత్సవం చేశారు. స్థానిక పెద్ద పోస్టాఫీసులో మొట్టమొదటి రు 100 ల భాండును శ్రీ దశరథరామిరెడ్డి, రు 5 ల భాండును శ్రీ కొట్రా ఆదిశేషయ్య కొన్నారు. (స్వ. వి.)

2

మూడున్నర కాసులు పెట్టి చేయించాను. మళ్ళీ పట్టెడి యిరింబావలా అయింది మాణిక్యం అది ఇప్పుడ్నేంచా చేసుకు తిరుగులాడనని మారాం చేస్తోంది. ఇప్పుడు కాయ్ సంకురాత్రికి వేసుకుందుగానని ఊనచ్చబెప్పి వప్పించాను. శేషం రక్షణగా సిద్ధికి బంగారం అవసరం అని అంతా అంటూంటే మీరు నగతేమిటి అన్నారు మావారు. పిల్లల పరీక్షలయిపోయాయి. శలవలివ్వగానే రక్తసంబంధం సినిమాకి మళ్లా పదమని మారాం చేస్తోంది చిట్టి. మామరిది పదిసార్లు చూశాడు. అందులో రేలంగినా సీతనా చూశాక మాయింటికెళ్లి సీతకోసం సత్యాగ్రహం చేస్తానని బెదిరిస్తున్నాడు. మీరు సీతకన్నేస్తే తనకి సతద్వారం వచ్చి బిక్కి కృళంబి పోతాట్ట. మా అందరికీ ఒకటో నవ్వో రక్తసంబంధం మధ్యేన్న పార్లు చూశాక్క! వేసిప్పటికి మూడు పార్లయింది. దూరాభారాన వున్నా సినిమా చూస్తూంటే మీరొచ్చేస్తకం వస్తున్నారు. నాయిది కేం గానీ చిట్టెమ్మా శివుడూ అదిచూసి ఎంత ఇష్టపోయారో చెప్పలేమ. శివుడికి బెల్లెలంటే వల్లమాలిన అపేక్షేమకోర ఇది చూశాక్కయితేనూ. భైస్కోపులో చేసి పోతే కల్పనలన్నీ చూపెడతారంటారుగానో సినిమా చూశాక అలా అనుకోబుద్ధియ్యలేదే. ఎల్లుండి మళ్లా వెళ్లేస్తున్నాము. ఇప్పుడుది మావూళ్లో ఘనోపాయం ఆడుతోంది. సావిత్రి యాప్పీగు బాగా చేసింది కదూ. అంతగొప్పట్టారు ఇండియాలోనే లేదన్నారు మావారు. నాకు ఎంటో రామారావు అంటోనచ్చాడు. అతనుదేవుడి వేషం వేసినప్పుడు దణ్ణం పెట్టబోదుగానో ఏవిటో ఇందులో అతను చూపెట్టిన అపేక్షే చూస్తూంటే కళ్లు చెమ్మగిల్లాయి. నమ్ముతావో లేదోగానో చచ్చిపోయే సేపులో దణ్ణం పెట్టేను. కళ్లుతెరుచుకుందికి చేతులెత్తి దణ్ణం పెట్టేను దణ్ణం పెట్టేందికి చేతులెత్తి కళ్లుత్తేస్తున్నానో తెలీదుగానో రెండూ బేళ్లూ చూశారు కదా పిచ్చిదానా అంటూ ఊడుంటేట్టేసరికి ఇదే పోయాను. పోరద దద్దరమంబ ఎవేవో వుత్తరాలు వస్తున్నాయి. మేస్నేహితురాళ్లు రాసింబ బహుప్రతిలాలుగా

ఆరోగ్యము మరియు ఉత్సాహమునకు

హేమో-ట్రాక్టో మాల్ట్!

హేమో-ట్రాక్టో మాల్ట్ శక్తిని హెచ్చించి, ఆకలిని పుట్టించే ఒక టానిక్కు. అది మీ ఆరోగ్యమును జాగురూకరకమైన మరియు మానవికమైన అంశనను పోగొట్టును.

హేమో-ట్రాక్టో మాల్ట్‌లో శక్తివిచ్చే ఖనిజ లవణముల కలవు. అవి రక్తకర్దకమైనవి కనుక వనుల పటుత్వమును యిస్తాయి. బాల కాంపదగా వాడబడుతున్న హేమో-ట్రాక్టో మాల్ట్ మిమ్మల్ని శక్తిత్వాహములో ఉంచేలా ఉంయబలో సహకరిస్తుంది.

అలెంబిక్ కర్మత్తి

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1 Editor: S. Sambhu Prasad. Phone: Madras 22244 & 21747 Hyderabad: 5703.

కడపజిల్లాలో నూనెగనులు

జమ్మలమడుగుదగ్గర కన్యతీర్థంలో పడే అవకాశాలు

కడప, జనవరి 1:

కడపజిల్లా జమ్మలమడుగు సమీప గ్రామమైన కన్యతీర్థంలో నూనెగనులు పడగల అవకాశాలున్నట్లు తెలుస్తున్నది.

కన్యతీర్థంలో నూనెగనులుపడే అవకాశాలు గురించి; అన్వేషణాత్మకంగా పరిశోధనలు జరిపేందుకు కేంద్రప్రభుత్వం తాలూకు నూనె, ఇంధనవాయుసంఘంవారు ఒక భూగర్భ శాస్త్రజ్ఞుణ్ణి నియమించారు.

ఈ భూగర్భ శాస్త్రజ్ఞుడు కన్యతీర్థంలో లభించే నీళ్ళను 'మచ్చుకు' తీసుకువెళ్లి పరీక్షించగా, ఆ నీళ్లలో నూనెతాలూకు పదార్థాలు వున్నట్లు తేలిందని తెలిసింది. నీళ్ళ పరీక్ష ఫలితాలు గురించి భూగర్భ శాస్త్రజ్ఞుడు వివరంగా నివేదికను సమర్పిస్తారని, ఆ నివేదికతో నూనె, ఇంధన వాయుసంఘం వేచివున్నదనికూడా తెలుస్తున్నది.

కన్యతీర్థం పెన్నానది ఒడ్డున వున్నది. అక్కడ గొప్పశివాలయంకూడా వున్నది. కన్యతీర్థంప్రాంతంలో నూనెగనులకై సంపూర్ణమైన పరిశోధనలు జరిపించవలసిందిగా కేంద్రప్రభుత్వానికి ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ వారు విజ్ఞప్తి చేశారు.

వియత్‌నాంనుంచి నూతన వత్సరాభినందనం

న్యూఢిల్లీ, జనవరి 1: ఉత్తర వియత్‌నాం భారతదేశాలమధ్య సర్వబంధాలను ఆకాంక్షిస్తూ అధ్యక్షుడు డా॥ హో—చి—మి, ప్రధాన మంత్రి శ్రీ ఫాంవాన్ డాంగ్‌లు రాష్ట్రపతికి, ప్రధానమంత్రి శ్రీ నెహ్రూకు నూతన సంవత్సరాభినందనలు పంపించారు.

మార్కాపురం పంచాయతి

మున్సిపాలిటీగా మార్చుకు విముఖత

మార్కాపురం, జనవరి 1: మార్కాపురం పంచాయతీ సభ్యులు డిశంబర్ 28 న పంచాయతీ అధ్యక్షుడు శ్రీ వత్సవ సుబ్బరాయుడు అధ్యక్షతన సమావేశమై, పంచాయతిని మున్సిపాలిటీగా మార్చుటకు మెజారిటీ సభ్యులు విముఖతను తెల్పారు. మొత్తం 9 మంది సభ్యులలో ముగ్గురు మాత్రం పంచాయతీని మున్సిపాలిటీగా మార్చుటకు సుముఖులు వెల్పడించారు.

ఈ మార్పు విషయమై పంచాయతీ సభ్యుల అభిప్రాయాన్ని ప్రభుత్వం కోరి వున్నది. (స్వ. ప్రి.)

రక్షణావసరాలదృష్ట్యా పాఠ్యాంశాల మార్పు

అఖిలభారత విద్యామహాసభ సూచన

లక్నో, డిసెంబరు 31: విద్యాయంత్రాలలో పాఠ్యక్రమాన్ని దేశరక్షణ అవసరాలకు అనుగుణంగా మలుచుకోవాలని అఖిలభారత విద్యామహాసభ తీర్మానించింది.

ఈ మహాసభ నాలుగురోజుల నుంచీ ఇక్కడ జరుగుతూ నేడే సమాప్తమైంది. ఎంతకాలమైనా ఎంతకష్టమైనా పోరాడి చైనా దురాక్రమణ దారులను మనగడ్డపైనుంచిపారద్రోలటానికి ప్రభుత్వంతీసుకొనే సకలచర్యలకూ తమ మద్దతును హామీఇస్తూ, ఈ స్థిరసంకల్పాన్ని ఆచరణలో పెట్టవలసిందిగా విద్యాసంస్థలనూ, ఉపాధ్యాయులనూ ఈ మహాసభ కోరింది.

మారిన పరిస్థితులదృష్ట్యా ప్రణాళికలోని విద్యాకార్యక్రమాలను అగ్రంగామారిన హామీ ఇచ్చినందుకు ప్రధానికి ఈ మహాసభ కృతజ్ఞతలు వెల్లడించింది.

కేంద్రప్రభుత్వం సూచించినరీతిగా, తృతీయ ప్రణాళికారంభంనుంచీ త్రివిధ ప్రయోజన పథకాన్ని అమలు జరపవలసిందని రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది.

ఇంగ్లీషు బోధకుల మహాసభ

ఇంగ్లీషు బోధకుల 13-వ మహాసభ రాత్రితో పూర్తి అయింది. ఈ దిగువవారిని వచ్చే సంవత్సరం కార్యనిర్వాహక వర్గంగా ఎన్నుకొన్నారు: అధ్యక్షుడు. ఆచార్య శ్రీనివాస అయ్యంగార్ (ఆంధ్ర) ప్రధాన కార్యదర్శి — డాక్టర్ రమేశ్‌మోహన్ (లక్నో) కోశాధికారి— ఆచార్య పి. ఎస్. పిళ్ళై (తిరువనంతపురం), సంయుక్త కార్యదర్శి డాక్టర్ ఎ. పి. జీ. ప్రీస్ (కాశీ).

NATIONAL DEFENCE GIVE TO LIVE

ఆకాశవాణి వినటానికి మీ ఫిలిప్స్ డీలరువద్దకు వెళ్ళండి



దేశపు ప్రస్తుత క్లిష్ట సమయంలో పరిస్థితుల వాస్తవిక వృత్తాంతము వెంట వెంటనే తెలుసుకోటానికి ప్రతివాడు తహతహలాడుతూంటారు. కాబట్టే, ఆకాశవాణి వార్తల ప్రసారం తరచుగా ఏర్పరిచింది. ఆకాశవాణి వలన అందజేయబడు వార్తలు, తదితర ప్రోగ్రాములు వినటానికి ఎవరైనా సరే ఫిలిప్స్ డీలర్ షాపుకు రావచ్చును.

మునుపటికంటె ఎక్కువగా ప్రస్తుతం మీకు రేడియో అవసరం. సదా మీ స్నేహపాత్రుడగు ఫిలిప్స్ డీలరు మీకు సేవనిచ్చుటకు ఎల్లప్పుడు సిద్ధముగా నున్నాడు.

వదంతులను వినకండి
ధైర్యమును బలపరచండి

PHILIPS ఫిలిప్స్ రేడియో

EWTPHR 57

అధికారం పొందిన ఫిలిప్స్ రేడియో వర్తకులు
ఆంధ్ర

చంద్రమోహన్ అండ్ కో, బ్రాంకోర్డు, కడప.
సినీ ఆర్ట్ ఎంటర్ ప్రైజెస్, రేడియో డీలర్లు, మదనపల్లి.
సిటీ ఎంపోరియం, రేడియో డీలర్లు, తణుకు (ప. గో. జిల్లా)
కే. యస్. కోసిగి అండ్ సన్స్, టాక్ బజార్, కర్నూలు.
మాడరన్ ఆటో స్టోర్సు, కాన్వెంట్ వీధి, విజయవాడ.
వైజాగ్ రేడియో కంపెనీ, మెయిన్ రోడ్డు, విశాఖపట్నం.
పాయినాథన్ అండ్ కో, బ్రాంకోర్డు, నెల్లూరు
వావిలి జనరల్ స్టోర్సు, పోస్టు బాక్సు నెం. 22. తిమ్మంచర్ల (పి.ఓ) గుంతకల్లు.
విజయ అండ్ కో. మెయిన్ రోడ్డు, గుంటూరు.
నేషనల్ సౌండ్ ఇంజనీరింగ్ వర్క్సు, మెయిన్ రోడ్డు, కాకినాడ.